# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

లోపలి పేజీలో



చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే గ్రామాలకు రోడ్లు వస్తున్నాయి

అనంతపురము | సంపుటి:02 | సంచిక:168 | ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




# శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ప్రమాదం

**-చిక్కుకున్న ఏడుగురు కార్మికులు**
**-ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం**
**- ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల క్రితం మళ్లీ మొదలైన పనులు**

ప్రజాభూమిప్రతినిధి,నాగర్‌కర్నూల్

తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలో SLBC టన్నెల్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ 14వ కిలోమీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కూలింది. పైకప్పు పడి ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.ఉదయం షిఫ్ట్‌లో సొరంగంలో పనులకు 50 మంది కార్మికులు వెళ్లారు. సొరంగంలో ఏర్పాటు చేసిన రింగ్‌లు కింద పడటంతో ప్రమాదం జరిగింది. ఒక్కొక్కరిగా సొరంగం నుంచి 43 మంది కార్మికులు బయటకు వచ్చారు. ఇంకా సొరంగంలో ఏడుగురు కార్మికులు చిక్కుకున్నారు. సొరంగంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పోలీసుల సాయంతో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల కిందటే మళ్లీ పనులు మొదలయ్యాయి. ఘటనాస్థలంలో నీటిపారుదలశాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

**టన్నెల్ ప్రమాదంపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్, ఎస్పీ, హైడ్రా, అగ్నిమాపక, నీటిపారుదలశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశంతో ఘటనా స్థలానికి పలువురు మంత్రులు హెలికాప్టర్‌లో వెళ్లారు. మంత్రుల వెంట నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు ఉన్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మిగతా 2లో



## టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు

**- మంత్రి ఉత్తమ్ కుమార్**

ప్రజాభూమిప్రతినిధి,నాగర్‌కర్నూల్

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డీఐజీ, ఐజీ, ఇరిగేషన్ ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు అధికారులు అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.ఈ ప్రమాదంలో గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య సాయం అందించాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

మిగతా 2లో

# గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేయండి...ఏపీపీఎస్సీకి ప్రభుత్వం లేఖ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షమలుపులు మీద మలుపులు చోటు చేసుకుంది. ఇప్పటి వరకు గ్రూప్-2మెయిన్స్ వాయిదా అంటూ ప్రచారం జరిగింది. అయితే అదంతా ఫేక్ ప్రచారం అని మెయిన్స్ యథాతథంగా జరుగుతాయని ఏపీపీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల 23న రెండు సెషన్లలో గ్రూప్-2మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి అని ఏపీపీఎస్సీ ప్రకటించింది. అంతేకాదు పరీక్షలు వాయిదా అంటూ తప్పుడు ప్రచారం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడతాం అంటూ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇంతలోనే ఏపీ ప్రభుత్వం మరో ట్విస్ట్ ఇచ్చింది. ఫిబ్రవరి 23న జరిగే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను కొన్ని రోజులు వాయిదా వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఏపీపీఎస్సీకి లేఖ రాసింది.

**పరీక్షలను వాయిదా వేయండి**

గ్రూప్-2 నోటిఫికేషన్ రెండేళ్ల క్రితం వచ్చిందని దాని ప్రకారం రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయంటూ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. రోస్టర్ విధానంలో తప్పులపై అభ్యర్థులు ఆందోళన చెందుతున్న విషయాన్ని ఏపీపీఎస్సీ దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని, గ్రూప్-2 మెయిన్స్ కొన్ని రోజుల వాయిదా వేయాలని ఏపీపీఎస్సీని కోరింది. రోస్టర్ తప్పులు సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వాయిదా వేయాలని కోరారు.



మిగతా 2లో



## రాష్ట్రంలో వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు -మంత్రి నాదెండ్ల మనోహర్

-నెల్లూరు జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన
-సంగంలో రైసుమిల్లు, జెండా దిబ్బలో స్టాక్‌పాయింట్‌ను తనిఖీ చేసిన మంత్రి
-క్యూఆర్ కోడ్ తో కూడిన రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడి

## ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... జగన్ హాజరయ్యే అవకాశం!

## ఏపీ ఫైబర్ నెట్ లో రూ.121 కోట్ల స్కాం

**-ఈ అవినీతికి చంద్రబాబే కారణమని తేల్చిన సీఐడీ**
**-ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబు ముద్దాయి**
**-సీఎంగా ఈ కేసు నుంచి బయటపడేందుకు చంద్రబాబు యత్నం**
**-ఏకంగా ఏపీ ఫైబర్ నెట్ ను నిర్వీర్యం చేసే కుట్ర**
**-ఏపీ ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డి ఫైర్**

2

## వైసిపి పాలనలో విద్యావ్యవస్థ నాశనమైంది: అశోక్ గజపతిరాజు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని టిడిపి నేత, మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు తెలిపారు. వైసిపి పాలనలో విద్యావ్యవస్థ నాశనమైందని ఆయన మండిపడ్డారు.

ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ.. నీతి అయోగ్ రిపోర్ట్ చూస్తే అర్థం అవుతుందని ధ్వజమెత్తారు. పాలకపాటి రఘువర్మ నిజాయితీ గల నేత కాబట్టే.. కూటమి ప్రభుత్వం తరపున మద్దతు ఇచ్చామని అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.



# బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

## - సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాజకీయం గత కొంతకాలంగా కులగణన సర్వే చుట్టూ తిరుగుతోంది. సమగ్ర సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలు చేస్తోంది. నివేదికలో బీసీల సంఖ్యను తగ్గించారని విమర్శలు చేశాయి. దీంతో ప్రభుత్వం కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఇవాళ ప్రజాభవన్‌లో కాంగ్రెస్ బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్ తీసుకున్నారు.

బీసీ రిజర్వేషన్ల కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ బీసీ నేతలదేనని అన్నారు. తప్పు తప్పు అని బిఆర్ఎస్ , బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయని... ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలని బీజేపీ, బిఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారాయన. రాష్ట్ర పార్టీ నేతలు బీసీ కులగణనపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే ప్రతిపక్షాల ఉచ్చు లో పడొద్దని సూచించారు. బీసీలు మౌనం గా ఉంటే మీకే నష్టమని చెప్పారు. బీసీలు నిలదిస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లోని ఓ రెండు వర్గాల వారు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇంకా రేవంత్ రెడ్డి



మాట్లడుతూ.. ” కులగణన ఎక్స్ రే లాంటిదని రాహుల్ గాంధీ గారు ఆనాడే చెప్పారు. అన్ని రంగాల్లో బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే కులగణన చేయాల్సిందేనని రాహుల్ గాంధీ గారు స్పష్టం చేశారు.

మిగతా 2లో

# భగవద్గీతపై ప్రమాణం చేసిన ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్ కాశ్ పటేల్



వాషింగ్టన్ : అమెరిక దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్‌గా భారత సంతతి వ్యక్తి కాశ్ పటేల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఈ సందర్భంగా భగవద్గీత సాక్షిగా ప్రమాణం చేయడం విశేషం. యుఎస్ అధ్యక్ష భవనం వైట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆటార్నీ జనరల్ పామ్ బోండీ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కాశ్ పటేల్ ప్రేయసి అలెక్సీస్ విల్కి న్స్, ఇతర కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గర్ల్ ఫ్రెండ్ భగవద్గీతను పట్టుకోగా కాశ్ పటేల్ దానిపై చేయి ఉంచి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తరువాత కాశ్ పటేల్ విలేకరులతో మాట్లాడారు.

ఇకపై ఎఫ్‌బిఐ లోపల, వెలుపల జవాబుదారీతనం ఉంటుందని ఆయన చెప్పారు. మరొక వైపు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. సంస్థ ప్రధాన కార్యాలయంలోని వెయ్యి మంది ఉద్యోగులను దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఫీల్డ్ ఆఫీసులకు బదలీ చేయనున్నట్లు కాశ్ పటేల్ ప్రకటించారు.

అదే విధంగా మరి 500 మందిని అలబామా, హంట్స్‌విల్లేలోని బ్యూరోకు పంపించనున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా, కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండవ సారి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తరువాత తన పాలకవర్గంలో భారత సంతతి వ్యక్తులకు కీలక బాధ్యతలు అప్పగిస్తున్న విషయం విదితమే.

ప్రజాభూమి

## 'ఛావా'పై ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ: మరాఠా సామ్రాజ్య వ్యవస్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితగాథ ఆధారంగా తెరకెక్కిన సినిమా 'ఛావా'. ఈ సినిమాలో విక్కీ కౌశల్ శంభాజీ మహారాజ్ పాత్రలో ఒదిగిపోయాడు. ఈ పాత్రలో ఆయన నటనకు దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి.ఇప్పటికే పలువురు ప్రము ఖులు ఈ సినిమాని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ సినిమాను ప్రశంసించారు. న్యూఢిల్లీ వేదికగా జరిగిన అఖిల భారతీయ మరాఠీ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ.. 'ఈ మహారాష్ట్ర, ముంబై వాసులు మరాఠా సినిమాలనే కాదు.. పూర్తి హిందీ సినిమా స్థాయిని పెంచారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఛావా ప్రభంజనం నడుస్తోంది' అని ప్రధాని అన్నారు. అంతేకాక.. శివాజీ సావంత్ అనే నవల తనని శంభాజీ మహారాజ్‌ను తనకు పరిచయం చేసిందని మోదీ ప్రస్తావించారు.ప్రధాని మోదీ మాటలు విన్న హీరో విక్కీ కౌశల్ ఆనందంలో మునిగి పోయాడు. 'ఇది నాకు ఎంతో గౌరవాన్ని అందించింది. మీరు చెప్పిన మాటలకు చాలా ధన్యవాదాలు' అంటూ పోస్ట్ పెట్టాడు.

# బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన చేసి తీరుతామని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన నిర్వహించాం. మన నాయకుడు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం.దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇలాంటి సాహసం చేయలేదు. కానీ తెలంగాణలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం అందరి భాగస్వామ్యంతో కులగణన నిర్వహించాం. సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడకగా ఉందనే.. ఆనాటి ప్రభుత్వం లెక్కలను బయటపెట్టలేదు. అందుకే ఆ వివరాలను ఎన్నికల కోసం వాడుకున్నారు తప్ప..ప్రజల కోసం వినియోగించలేదు. కానీ మేం చిత్తశుద్ధితో కులగణనపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం. చట్టపరంగా ఇబ్బందులు కలగకుండా ప్లానింగ్ డిపార్ట్ మెంట్ కు అప్పగించి కులగణను పకడ్బందీగా నిర్వహించాం. ఇంటింటికి ఎన్యుమరేటర్లను పంపి సమాచారాన్ని సేకరించాం. సేకరించిన సమాచారాన్ని తప్పులు దొర్లకుండా ఎన్యూమరేటర్ సమక్షంలో కంప్యూటరీకరించాం.తప్పులు జరిగాయని మాట్లాడుతున్న వారు ఏ బ్లాక్ లో ఎక్కడ తప్పు జరిగిందో చెప్పాలి. ప్రక్రియను తప్పుబట్టడం ద్వారా మొత్తం వ్యవస్థను కుప్పకూల్చేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇది బీసీ సోదరులు గమనించాలి. స్వతంత్ర భారత దేశంలో ఎవ్వరూ ఇప్పటివరకు కులగణన చేపట్టలేదు. ఒక్కసారి బీసీల లెక్క తెలిస్తే వాటా అడుగుతారనే దీనిపై కొందరు కుట్ర చేస్తున్నారు. ఎంతో కాలంగా ఉన్న డిమాండ్ ను మనం విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్నాం. బీజేపీలో ఉన్న ఒకటి రెండు ఆధిపత్య సామాజిక వర్గాలకు నష్టం జరుగుతుందనే వాళ్లు కులగణనపై కుట్రలు చేస్తున్నారు.

దేశంలో కులగణన చేపట్టడం ఇష్టంలేకనే బీజేపీ కులగణనపై తప్పుడు ప్రచారం చేస్తుంది. కేసీఆర్ సర్వే ప్రకారం బీసీలు 51 శాతం మాత్రమే...కానీ మన కులగణన ప్రకారం 56.33 శాతం. ఇక బీసీల లెక్క తగ్గిందో పెరిగిందో మీరే చెప్పండి. గుజరాత్‌లో ముస్లింలు ఓబీసీ కేటగిరీలో ప్రయోజనం పొందుతున్నారని... తాను ఎప్పుడూ మీడియాలో చెప్పుకోలేదని మోదీ 2023లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ బండి సంజయ్.. రేవంత్ రెడ్డి బీసీలలో ముస్లింలను కలిపారని చెబుతున్నారు. తప్పుడు మాటలు మాట్లాడటం కాదు.. ఏ బ్లాక్ లో ఏ ఇంట్లో తప్పు జరిగిందో నిరూపించాలని కెసిఆర్, బండి సంజయ్, కిషన్ రెడ్డికి సవాల్ విసురుతున్నా.భవిష్యత్ లో దేశంలో బీసీ రిజర్వేషన్ల గురించి చర్చించాలంటే తెలంగాణ గురించి, రేవంత్ రెడ్డి గురించి చర్చించుకునే పరిస్థితి ఉంటుంది. ఈ అవకాశాన్ని జారవిడి చుకుంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదు.నేను రాజకీయ అజ్ఞానంతో మాట్లాడటంలేదు. మా నాయకుడి ఆదేశాలను పాటించే వ్యక్తిగా మాట్లాడుతున్నా. నాయకుడి ఆదేశాలను పాటించడమే నా ధర్మం. ఈరోజు మనం చేసిన లెక్క నూటికి నూరు శాతం పక్కా.

ఎవరు ఏం చెప్పినా నమ్మొద్దు. మోదీ రాజకీయంగా వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందనే ఈ ప్రక్రియను తప్పుబడుతున్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉద్యోగాలు పోతాయనే దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. పకడ్బందీ ప్రక్రియతో కులగణన చేశాం...దీన్ని కాపాడుకుని ప్రజల్లోకి తీసుకెళ్లండి. ప్రక్రియ పూర్తి చేయడంతో నా బాధ్యత పూర్తయింది. దీన్ని పట్టాలెక్కించి గమ్యం చేర్చే వరకు ముందుకు తీసుకెళ్లే బాధ్యత మీదే.బీజేపీకి నేను సవాల్ విసురుతున్నా... మీరు జనగణనలో కులగణన చేర్పండి.. ఎవరి లెక్క తప్పో తేలుతుంది. జనగణనలో కులగణన చేర్చాలని ఈ సమావేశం వేదికగా తీర్మానం చేస్తున్నాం. సామాజికవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించి మార్చి 10 లోగా తీర్మానాలు చేయండి. మీ ఐకమత్యాన్ని చాటండి... అప్పుడే మీకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల పరంగా ప్రయోజనం ఉంటుంది. బలహీన వర్గాలకు కులగణన నివేదికనే బైబిల్, ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్".. అని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఏపీ ఫైబర్ నెట్ లో రూ.121 కోట్ల స్కాం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



ఫైబర్ నెట్ కార్పోరేషన్ ద్వారా గతంలో రూ.121 కోట్ల అవినీతికి పాల్పడిన కేసులో ముద్దాయిగా ఉన్న చంద్రబాబు నేడు అధికారాన్ని ఉపయోగించుకుని ఈ కేసు నుంచి బయటపడేందుకు కుట్ర చేస్తున్నాడని ఏపీ ఫైబర్ నెట్ మాజీ చైర్మన్, వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు పూనూరు గౌతంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాల యంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఇప్ప టికే ఈ కేసులో సీఐడీ అన్ని ఆధారాలతో చంద్ర బాబుపై కేసులు నమోదు చేసిందని, దీని నుంచి తప్పించుకునేందుకు ఇప్పుడు ఏపీ ఫైబర్ నెట్ నే రద్దు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ కేసులో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చిన ఐపీఎస్ అధికారులను తమ స్టేట్ మెంట్లను మార్చి చెప్పాలని ప్రభుత్వం బెదిరిస్తోందని అన్నారు. 2014–19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఏపీ ఫైబర్‌నెట్ కార్పోరేషన్ ను ప్రారంభించింది. ఈ సంస్థను అడ్డం పెట్టుకుని చంద్రబాబు రూ.121 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏపీ ఫైబర్ నెట్ లో జరిగిన అవినీతి బయటపడింది. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో సీఐడీ ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అక్రమాలు, అవినీతి వ్యవహారాలను ఆధారాలతో సహా బయటపెట్టింది. ఇప్పటికే ఏపీ ఫైబర్ నెట్ అవినీతి వ్యవహారంలో చంద్రబాబుపై కేసు నమోదయ్యింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఈ కేసుల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకోసం ఏకంగా ఏపీ ఫైబర్ నెట్ కార్పోరేషన్ నే మూసేసేందుకు కుట్ర జరుగుతోంది. ఏపీ ఫైబర్ నెట్ స్కామ్‌లో నిండా కూరుకు పోయిన సీఎం చంద్రబాబు, ఇప్పుడు మళ్లీ అధికారంలోకి రావడంతో, దాన్నుంచి బయట పడేందుకు యథేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడు. అందుకోసం ఎంతకైనా తెగించేందుకు చంద్రబాబు వెనుకాడడం లేదు. గతంలో ఈ కేసులో తమ స్టేట్‌మెంట్ లను ఇచ్చిన ఐఏఎస్ అధికారులను బెదిరించడం, భయపెట్టడం ద్వారా, వారు తమ స్టేట్‌మెంట్ లను మార్చి చెప్పేలా వత్తిడి చేస్తున్నారు. ప్రయత్నం చేస్తున్నారు.

### ఏపీ ఫైబర్ నెట్ లో జరిగిన అవినీతి క్రమం ఇది...

2014–19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు తన సన్నిహితుడు వేమూరి హరికృష్ణ ప్రసాద్ ద్వారా ఏపీ ఫైబర్ నెట్ కార్పోరేషన్ లో భారీ అవినీతికి పాల్పడ్డారు. రూ.333 కోట్ల మేరకు ఆనాటి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ ద్వారా టెండర్లు పిలిచింది. దీనిలో మొత్తం రూ.321 కోట్ల మేర అవకతవకలు జరగగా, తరువాత అధికారంలోకి వచ్చిన వైయస్ఆర్సీపీ ప్రభుత్వ ఆదేశాలతో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ విచారణలో రూ.121 కోట్లకు సంబంధించిన అవినీతికి పక్కాగా ఆధారాలు దొరికాయి. ఈ అక్రమాలకు కారణమైన టెర్రాసాఫ్ట్ సంస్థ గతంలో టెండర్ ప్రక్రియ లోపభూయిష్టం, పని చేయకపోయినా చేసినట్లు చూపడం, బిల్లులు తీసుకోవడం, నాసిర కం పరికరాల వినియోగం వంటి అవకతవకలకు పాల్పడటం వల్ల సదరు సంస్థను రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. అయితే ఆ సంస్థలో కీలక స్థానంలో పనిచేస్తున్న వేమూరి హరికృష్ణ ప్రసాద్ సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కావడంతో ఈ సంస్థను అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడేం దుకు ప్రణాళికను సిద్దం చేశారు. దీనిలో భాగంగా నిబంధనలకు విరుద్దంగా టెర్రా సాఫ్ట్ కంపెనీపై విధించిన నిషేదను తెలుగుదేశం ప్రభుత్వం ఏకపక్షంగా తొలగించింది. 2015, మే 11న టెర్రా సాఫ్ట్ ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టగా, అదే ఏడాది ఆగస్టు 6న ఆ నిషేధం ఎత్తివేశారు. ఆ మర్నాడే ఏపీ ఫైబర్ నెట్ టెండర్లు పిలిచారు. ఈ టెండర్లకు ముందే ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టిన టెర్రాసాఫ్ట్ కంపెనీలో కీలక స్థానంలో పనిచేసిన వేమూరి హరికృష్ణ ప్రసాద్ ను ఆ సంస్థ నుంచి రాజీనామా చేయించి ఏపీ ఫైబర్ నెట్ కార్పోరేషన్ లో డైరెక్టర్ గా నియమించారు. ఇదే వేమూరి హరికృష్ణ ప్రసాద్‌పై గతంలో హైదరాబాద్‌లో శిక్ష పడింది. ఈవీఎంల ట్యాంపరింగ్ చేశాడని ముంబైలో కేసు నమోదైంది. అటువంటి వ్యక్తి ద్వారా ఏపీ ఫైబర్ నెట్ టెండర్లు టెర్రాసాఫ్ట్ కు కట్టబెట్టారు. ఈ మొత్తం ప్రక్రియలో వేమూరి హరికృష్ణ ప్రసాద్ కీలకంగా వ్యవహరించారు. దొంగ చేతికే తాళం ఇచ్చిన చందంగా వేమూరి హరికృష్ణ ను అడ్డం పెట్టుకుని చంద్రబాబు చేసిన అ అవినీతి కుంబకోణం వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సీఐడీ విచారణలో ఈ వాస్తవాలు బయటపడ్డాయి.

### ఏపీ ఫైబర్ నెట్ బలోపేతంకు వైయస్ఆర్ సీపీ హయాంలో కృషి

వైయస్ జగన్ సీఎం అయిన తరువాత ఏపీ ఫైబర్ నెట్ కార్పోరేషన్ సామర్థ్యంను గణనీ యంగా పెంచేందుకు చొరవ చూపారు. దీనిలో భాగంగా జాతీయ స్థాయిలో మొట్టమొదటి సారిగా ట్రిబుల్ ప్లే అంటే ఫోన్, నెట్, కేబుల్ కనెక్షన్ ను వినియోగదారులకు చేరువ చేశాం. కేవలం రూ.190 కే ఇంటర్నెట్ ను ప్రజలకు అందించాం. ఇంకా ఫస్ట్ డే ఫస్ట్ సినిమా తెచ్చాం. మొత్తం కోటి కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక వసతులు కల్పించాం. నెట్‌వర్క్ విస్తరించాం. ఇంకా తొలిసారిగా ప్రైవేటు సంస్థలకు కూడా నెట్ ఇచ్చేలా సంస్థను అభివృద్ధి చేశాం. అలాంటి సంస్థను చంద్రబాబు ఆదేశం మేరకు ఇవాళ నిర్వీర్యం చేస్తున్నారు.

### క్రిమినల్ మైండ్ సెట్ తో పనిచేస్తున్న చంద్రబాబు

ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చంద్రబాబు గతంలో తనపై ఉన్న కేసుల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. మొత్తం క్రిమినల్ మైండ్‌సెట్‌తో చంద్రబాబు పని చేస్తున్నాడు. ఎక్కడా ప్రజాస్వామ్య విలువలు లేవు. నైతికత అంత కంటే లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు రాష్ట్రంలో ఒక మాఫియా రాజ్యం నడుపుతున్నాడు. నిజంగా చంద్రబాబు ఏ తప్పూ చేయకపోయి ఉంటే, ఇన్ని ఘోరాలు చేయాల్సిన అవసరం లేదు కదా? కూటమి పార్టీలకు ప్రజలు అధికారం ఇచ్చింది వారికి సేవ చేయడం కోసం కాదు. కేవలం తాము బాగుపడడం, కేసుల నుంచి బయట పడటానికే అన్నట్లుగా ఉంది. విపక్షాన్ని వెంటాడడం, కక్ష సాధింపులు, విపక్ష నేతలు, నాయకుల హత్యలు, వారిపై హత్యా యత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం.. అన్నట్లుగా సాగుతోంది సీఎం చంద్రబాబు పాలన. ఇంకా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. వెంటాడడం.. ఇదే కూటమి ప్రభుత్వ పనిగా మారిపోయింది.

# టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు

మొదటిపేజీ తరువాయి

ఎస్డీఆర్ఎఫ్, ఎన్ఆర్డీఎఫ్ బృందాలు కాసేపట్లో ప్రమాద స్థలికి చేరుకోనున్నాయి. సహాయక చర్యలు చేపట్టే విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితిని తెలియజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మట్లాడుతూ.. ఉదయం 8గంటలకు కార్మికులు టన్నెల్ లోపలికి వెళ్లారని... 8.30గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారని చెప్పారు.

టన్నెల్‌లో ఒకవైపు నుంచి నీరు లీకై మట్టి కుంగి పెద్ద శబ్దం వచ్చిందని... టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారని చెప్పారు. వెంటనే అప్రమత్తమై 42 మంది కార్మికులను బయటకు తీసుకొచ్చారని వివరించారు. బోరింగ్ మిషన్ ముందున్న 8మంది చిక్కుకుపోయారని... వారిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.8మంది ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా మని మంత్రి తెలిపరు. ఉత్తరాఖండ్‌లో ఇలాంటి ఘటన జరిగితే టన్నెల్‌లో వారిని రెస్క్యూ చేసిన ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడామని చెప్పారు. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝార్ఖండ్ వాసులుగా గుర్తించామన్నారు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్‌కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారని వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదన్నారుయ మంత్రి. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్‌గా మారిందిని చెప్పారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేయండి...ఏపీపీఎస్సీకి ప్రభుత్వం లేఖ

మొదటిపేజీ తరువాయి

అయితే ఏపీపీఎస్సీ ఈ లేఖపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఇకపోతే రోస్టర్ అంశంపై కోర్టులో విచారణ జరుగుతుంది అని ఏపీపీఎస్సీకి రాసిన లేఖలో ప్రభుత్వం పేర్కొంది. ఈ రోస్టర్ అంశంపై కేసులో పిటిషన్ మార్చి 11న విచారణకు రానుందని ప్రభుత్వం తెలిపింది. కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసేందుకు ఇంకా సమయం ఉందని లేఖలో స్పష్టం చేసింది. అప్పటివరకు అంటే మార్చి 11 వరకు పరీక్ష నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీకి సూచించింది.

### గ్రూప్-2మెయిన్స్‌పై అభ్యర్థుల ఆందోళన

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఫిబ్రవరి 23న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల్లో రోస్టర్ విధానంలో నెలకొన్న లోపాలను సరిచేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు రోస్టర్ పాయింట్ విధానాన్ని సవరించాలని కోరుతూ ఆందోళనలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో సైతం ఏపీ గ్రూప్ 2 అభ్యర్థులు నిరసనలకు దిగుతున్నారు. 2023 డిసెంబర్ 11న జారీ చేయబడిన నోటిఫికేషన్ రోస్టర్ లోపాలు ఉన్నాయని.. జార్ఖండ్‌లో జరిగినట్లుగా నియామక ప్రక్రియ చట్టపరమైన అడ్డంకులను ఎదుర్కోవలసి రావచ్చని, ఇది నోటిఫికేషన్ రద్దుకు దారితీయవచ్చు అని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలపై ఏపీ ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు. రోస్టర్ పాయింట్ విధానాన్ని సవరించకపోతే ఇది భవిష్యత్తులో తమ ఉద్యోగ అవకాశాలను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. గ్రూప్-2 మెయిన్స్‌లోని రోస్టర్ విధానంలో లోపాలు ఉన్నాయని, వీటిని సరిచేసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏపీపీఎస్సీ వెంటనే స్పందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా స్పందించి పరీక్షను నిర్వహించే ముందు రోస్టర్ విధానాన్ని సరిదిద్దాలని గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### గ్రూప్ -2 నిర్వహణపై న్యాయనిపుణుల సలహా తీసుకుంటాం: మంత్రి లోకేశ్

అయితే గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. గ్రూప్ 2 అభ్యర్థుల ఆందోళనలను తాను అర్థం చేసుకున్నానని.. పరిష్కరం కోసం అన్ని మార్గాలను అన్వేషిస్తున్నానని తెలిపారు. ''గ్రూప్ 2 అభ్యర్థుల నుంచి పరీక్షలను వాయిదా వేయమని నాకు చాలా అభ్యర్థనలు వచ్చాయి. వారి ఆందోళనలను నేను అర్థం చేసుకున్నాను. మా న్యాయ బృందాలతో సంప్రదించి, పరిష్కారాన్ని కనుగొనడానికి అన్ని మార్గాలను అన్వేషిస్తాము'' అని నారా లోకేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

### గ్రూప్ 2 నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు: ఏపీసీసీ చీఫ్ షర్మిల

ఈ క్రమంలోనే గ్రూప్ 2 అభ్యర్థుల ఆందోళనపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా స్పందించారు. గ్రూప్ 2 నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని... తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారని.. అలాంటి పరిస్థితుల్లో హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమిటని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆందోళనలో ఉన్న గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

# రాష్ట్రంలో వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ రేషన్ కార్డులు ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్ లను కలిగి ఉంటాయని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్య గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెండా దిబ్బ వద్ద స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదలైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులను అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం-2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం మంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు.

# ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... జగన్ హాజరయ్యే అవకాశం!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 24 నుంచి జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున రాష్ట్ర గవర్నర్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. బీఏసీ సమావేశం అనంతరం, ఈసారి అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయన్న అంశంపై స్పష్టత రానుంది. కాగా, ఈసారి వైసీపీ అధినేత జగన్ తో పాటు, ఆ పార్టీకి చెందిన ఇతర ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీకి హాజరవుతారని తెలుస్తోంది. ఎందుకంటే... వరుసగా 60 పనిదినాల పాటు అసెంబ్లీకి హాజరుకాకపోతే, సదరు ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుందని ఇటీవలే ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఓ ప్రెస్ మీట్ లో చె ప్పారు. ఆ లెక్కన జగన్ కు అనర్హత ముప్పు పొంచి ఉందని సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో, శాసనసభ సభ్యత్వాలు రద్దయ్యే ప్రమాదం ఉండడంతో... జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు ఒక రోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరై వెళ్లిపోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

# తల్లి తండ్రి మందలించారని కొడుకు ఆత్మహత్య

ప్రజాభూమి పలాస:



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పద్మనాభపురం శివాజీ నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి ఇంటర్ విద్యార్థి మృతి చెందాడు ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే పరీక్షలు సమీపిస్తుండడంతో చదవమని తల్లి తండ్రి మందలించగా మనస్థాపం చెందిన యశ్వంత్ (17 )ఉరి వేసుకున్నాడుబుడుమూరు దుర్గారావు ఇటుకలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతు న్నారు కుమారుడు యశ్వంతు కాశీబుగ్గ సూర్య తేజ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు మా గ్రామానికి సంబంధించిన పెనుగుర్తి లక్ష్మి వైఫ్ ఆఫ్ జగన్ లేటు గారి కుమార్తె వివాహానికి విక్రపురం ఒరిస్సా గ్రామానికి మా గ్రామస్తులతో కలిసి వివాహానికి వెళ్లి వచ్చాడు ఈ తరుణంలో ఇంటర్ పరీక్షలు మార్చి నెలలో ఉన్నందున కాలేజీకి వెళ్లకుండా పెళ్లికి ఎందుకు వెళ్లాడని దుర్గారావు కుమారుడని మందలించాడు ఈరోజు ఉదయం 21 /02/ 2025 నా ఉదయం 8:30 గంటల సమయంలో ప్రతిరోజు లాగే కాలేజీకి వెళతానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు సాయంత్రం ఎప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కాలేజీ వారికి సంప్రదించగా మీ అబ్బాయి కాలేజీకి రాలేదని చెప్పడంతో మేము చుట్టుప్రక్కల మరియు కాశీబుగ్గలో కూడా వెనుకులాడాము మా చుట్టుప్రక్కల నేను నా బంధువులు నా మేనల్లుడుతో ఊరికి కలిసి వెతుకులాడుతూ సుమారు రాత్రి 9:30 గంటలకు మేము ఇటుకుల పని చేసుకుంటున్న ప్రాంతం కోసంగిపురం ఫ్లైఓవర్ బ్రిడ్జ్ ఆర్ జె ఆర్ కాలనీకి దగ్గర్లో ఒక ఇంటి మీద పైన ఉన్న ఇంటి కిటికీకు ఒక పల్చటి సన్నని గుడ్డతో మెడకి ఉరి వేసుకుని క్రిందన పడి ఉన్నాడు నేను మరియు నా మేనల్లుడు అయినా ఊరికి పూర్ణతో లేపి చూడగా చనిపోయి ఉన్నాడు మా కుమారుడు నేను నా భార్యతో కలిసి మందలించడం వల్ల మన స్థాపించింది చనిపోయి ఉండవచ్చుఅని దుర్గారావు పోలీసులకి వెల్లడించారు మృతదేహాన్ని పోస్టుమార్టానికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# మాజీ మంత్రివర్యులు డాక్టర్ సిదిరి అప్పలరాజు జన్మదిన వేడుకలు



ప్రజాభూమి పలాస:

జన్మదిన వేడుకలు సందర్భంగా ఈరోజు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొదటిగా పలాస ప్రగతి భవన్ వద్ద వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్చే చేసి డాక్టర్ సిదిరి అప్పలరాజు జన్మదిన వేడుకలు ప్రాంభించారు.అనంతరం మాజీ మంత్రి జన్మదినోత్సవం పురస్కరించు కుని పలాస ప్రభుత్వఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.తదుపరి పలాస ముత్యాలమ్మ కోనేరు వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద మాజీ మంత్రిగారి పేరు మీద వైస్సార్సీపీ పట్టణ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అదే ఆలయం వద్ద మాజీ మంత్రి పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపి కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు మరియు మాజీ మంత్రిగారి అభిమానులు పాల్గొన్నారు





ప్రజాభూమి



## పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ ఎన్నికల ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి నుండి పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ ఎన్నికల ప్రచార నిర్వహించారు. నియోజవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, ప్రత్యేక పరిశీలకలు గంటా నూకరాజు మరియు స్థానిక ఎన్డీఏ కూటమి శ్రేణులతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలు వంచుతూ , ఓట్లు అభ్యర్థించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు..ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్లకు పునర్ వైభవం వచ్చిందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వీధికి ప్రతి ఇంటి ఎదురుగా రోడ్డు వేస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నకే చెందుతుందన్నారు.. యువత భవిష్యత్తు కోసం పెద్ద ఎత్తున రాష్ట్రానికి కంపెనీలను ఆహ్వానిస్తూ ఉపాధి కల్పన కల్పించే బాధ్యత నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని అన్నారు.. వారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళ్తుందని, అలాంటి నాయకుడికి మద్దతు ప్రకటిస్తూ అండగా ఉండవలసిన బాధ్యత ప్రతి యువకుడి పై ఉందని, గ్రాడ్యుయేట్ ఓటర్ లందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరము కి మద్దతుగా నిలవాలని కోరారు... కార్యక్రమంలో ఎన్డీఎ శ్రేణులుపాల్గొన్నారు

## రాష్ట్రస్థాయిలో జరుగు గోదావరి టాలెంట్ టెస్ట్ ప్రతిభ పరీక్ష ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నాం.

### గోదావరి క్యాలెండర్ టెస్ట్ కన్వీనర్ గంగీ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

గోదావరి ప్రతిభ పరీక్ష వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్టేట్ లెవెల్ టెన్త్ క్లాస్ ఆబ్జెక్టివ్ టెస్ట్ 23 వ తారీఖున జరుగుతున్నట్లు సంస్థ కన్వీనర్ గంగిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ పరీక్ష రాజమండ్రిలో అక్షర శ్రీ జూనియర్ కాలేజ్ తిలక్ రోడ్ రాజానగరంలో దివ్య జూనియర్ కాలేజ్ రాజానగరం కోరుకొండలో సరస్వతి జూనియర్ కాలేజ్ లో ఉదయం 10 గంటలకు పరీక్ష జరుగుతుంది ఆయన అన్నారు ఈ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు సెకండ్ ర్యాంకు 3000 రూపాయలు ర్యాంకు 2000 రూపాయలు మేమెంటో సర్టిఫికెట్ ఇవ్వబడును డిస్టిక్ ఫస్ట్ సెకండ్ ర్యాంకులు సర్టిఫికెట్ ప్రతిస్కూలు ఫస్ట్ సెకండ్ కి బహుమతులు ఇవ్వబడునని ఆయన అన్నారు పరీక్షల హాజరైన విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రాజమండ్రి ప్రైవేట్ కాలేజీలో స్కాలర్షిప్ వర్తిస్తుందని ఆయన చెప్పారు మరిన్ని వివరాలకు పరీక్ష రాయాలనుకున్న విద్యార్థులు ఉదయం 9 గంటలకి పరీక్షా కేంద్రాల వద్ద పేరు నమోదు చేసుకోవచ్చు 83 2828 3244, 94401 27988 నెంబర్ కి సంప్రదించవలెను.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు గంట నూకరాజు

### - ఎన్డీఏ కూటమి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రతిపాడు నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, నియోజవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజుల ఆధ్వర్యంలో ప్రతిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో స్థానిక ఎన్డీఏ శ్రేణులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర%శీ% కి మద్దతుగా నిలవాలని శ్రీ భారతి విద్యానికేతన్ ఉపాధ్యాయులను కోరారు.

శ్రీ భారతి విద్యానికేతన్ లో ఉపాధ్యాయులు వారి అనుబంధ వర్గాల వారి ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లు ను కలిసి కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు.. ఈ సందర్భంగా మెట్ల రమణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారములోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో అనేక రంగాల్లో వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలు పడి చంద్రబాబునాయుడు ఇప్పుడే గాడిన పెడుతున్నారని అన్నారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో మోయలేని భారాన్ని మోస్తుందని, భావితరాల భవిష్యత్తుకు విఘాతం కలిగించే విధంగా గత ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం కోసం శ్రమించే చంద్రబాబు రాష్ట్రానికి ఒకపక్క పెట్టుబడులు తెస్తూనే, మరోపక్క కేంద్రం నుండి నిధులు రాబడుతూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.. కావున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లందరూ చంద్రబాబు నాయుడు గారు నిలబెట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.. ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యావేత్తలైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లు అందరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొమ్ముల కన్నబాబు, మంతిన వెంకటరమణ, గొంతెన సురేష్, పల్లా గోపి, దాకారపు కృష్ణ, జువ్విన తిరుపతిరావు, రామిశెట్టి మురళి, రామిశెట్టి సీతారాం. సుంకర సోమరాజు. సుంకర భవాని. సుంకర వీరబాబు. గంగాధర్ రామారావు, గోరగడ్ల సూరిబాబు, సుంకర చిట్టిబాబు, ముద్దా బుల్లబ్బాయి. ఎంపీటీసీ రాజబాబు, డాక్టర్ నాగేశ్వరరావు, చెవల కామేశ్వరరావు , నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

### జగ్గంపేట గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి. తన్మైయ

ప్రజా భూమి జగ్గంపేట



ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి అని జగ్గంపేట గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి. తన్మై యి జగ్గంపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆమె తెలియజేశారు. జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ఆధ్వర్యంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈ తన్మై యి మాట్లాడుతూ ఇప్పటివరకు జగ్గంపేట రైతు సేవ కేంద్రంలో 300 మంది రైతులు రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకున్నారని ఇంకా 600 మంది రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని లేదంటే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు నిలిపివేయడం జరుగుతుందని జగ్గంపేట గ్రామంలో ఉన్న ప్రతి రైతు సచివాలయం 2 పక్కనే ఉన్న రైతు సేవా కేంద్రం వద్దకు వచ్చి పొలం పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింక్ ఫోన్ నెంబర్ తీసుకురావాలని ఈ రిజిస్ట్రేషన్ ఏపీ ద్వారా పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ ఆధునికరణ యంత్రాలు,(ఏపీఎంఐపి) డ్రిప్పు, స్ప్రి%శీ%కర్లు వంటి యంత్రాలు రాయితీ ద్వారా అందిస్తామన్నారు, రైతులందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని చేసుకోవాలని ఈనెల 25వ తేదీతో ఈ నమోదుకు ఆఖరి తేదీ అని తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు..- 224 మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు

- సిబ్బందికి రెండు దశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు
- 112 పోలింగ్ స్టేషన్లకు మైక్రో అబ్జర్వర్ల నియామకం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈ నెల 27న జరిగే కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు ఎన్‌టీఆర్ జిల్లాస్థాయిలో పటిష్ట ఏర్పాట్లు చేశామని.. ఇప్పటికే 224 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో)కు రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వి.కరుణ.. నియోజకవర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులతో శనివారం వర్చువల్‌గా సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లాలోని ఏర్పాట్లను వివరించారు. 112 పోలింగ్ స్టేషన్లకు 112 మంది పీవోలు, 112 మంది ఏపీవోలను నియమించామని... ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఇద్దరు చొప్పున ఇతర ప్రిసైడింగ్ అధికారుల (ఓపీవో)ను నియమించినట్లు తెలిపారు. మూడు కేటగిరీలకు సంబంధించి రిజర్వ్ కేటగిరీలో 90 మంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున మొత్తం 112 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని.. 19 మందిని రిజర్వ్‌లో ఉంచినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించి విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్లలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 224 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా రిజర్వ్‌తో కలిపి 324 బాక్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 454 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో 24 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్ఎస్‌టీ) విధులు నిర్వర్తిస్తున్నట్లు వెల్లడించారు. 11 చెక్‌పోస్టుల వద్ద రెండు షిఫ్ట్‌ల్లో 22 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్-ఎస్‌టీ) విధుల్లో ఉన్నాయని, ఏడు వీడియో సర్వైలెన్స్ టీమ్స్ (వీఎస్‌టీ) కూడా పనిచేస్తున్నాయన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీర్లను కూడా అవసరం మేరకు నియమించామని, నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల వ్యయ పరిశీలన బృందం అప్రమత్తతతో పనిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. వర్చువల్ సమావేశంలో డీఆర్‌వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగ్గంపేట లైన్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు

### 50 సంవత్సరాలుగా జగ్గంపేట లైన్స్ క్లబ్ చేసిన సేవలను కొనియాడిన ఆహ్వానితులు




ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక గోకవరం రోడ్ లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట లైన్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 1975 ఫిబ్రవరి 22వ తేదీన డాక్టర్ గోలి శ్రీరాములు ప్రారంభించిన లైన్స్ క్లబ్ 50 సంవత్సరాలుగా వివిధ రకాలుగా జగ్గంపేట ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఎం ఎస్ బి గంగాధరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్ బాబు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇవివి ఈశ్వర్ కుమార్, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ చిట్టి నీడి శ్రీనివాసరావు హాజరయ్యారు. లైన్స్ క్లబ్ కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేట లైన్స్ క్లబ్ సెక్రటరీ లైన్ డాక్టర్ పద్మావతి, ట్రెజరర్ లైన్ సిహెచ్ జగ్గారావు పర్యవేక్షణలో కార్యక్రమాలన్నీ అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా 50 సంవత్సరాల లైన్స్ క్లబ్ జండా ఆవిష్కరించిన ముఖ్య అతిథి అనంతరం 50 సంవత్సరాల జగ్గంపేట లైన్స్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించారు. చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో లయన్ వేలూరి సూర్యనారాయణ, మాటూరి మంగతాయారు,మంజూలురి విశ్వేశ్వరరావు, సెట్ అనిల్ కుమార్, డి ఎస్ ఎస్ వి వర్మ, వి ఎస్ నూకరాజు, బివియన్ రెడ్డి, దాసరి తిరుమలరావు, డివిఎస్ రాజు, విజయ్ కుమార్ రాజు, కోడూరి రంగారావు, గ్రంధి వెంకటేశ్వరరావు, డాక్టర్ బాదం బాలకృష్ణ, తిరుపతి రాజు, డి రాఘవేంద్రరావు, పి ఎస్ శర్మ, వి ఉమామహేశ్వరరావు, జగ్గంపేట లైన్స్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### -టెక్ ఫెస్ట్ ప్రారంభంలో న్యాయమూర్తి లలితా లక్ష్మి హారిక కోట

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు శాస్త్ర, సాంకేతికతను పెంపొందించుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన టెక్ ఫెస్ట్-2026 న్యాయమూర్తితో పాటు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, పాఠశాల వ్యవస్థవక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులు రూపొందించిన సుమారు 300 ప్రయోగ నమూనాలను తయారుచేశారు. ఇందులో న్యాయమూర్తి రోబో టెక్, అడవుల సంరక్షణ, స్నో వరల్డ్, వర్కింగ్ నమూనాలను పరిశీలన చేశారు. అనంతరం న్యాయమూర్తి లలితా లక్ష్మి హారిక కోట మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆలోచనలకు పునాదిగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రస్తుత వైజ్ఞానిక ప్రదర్శనలో పుస్తక రూపంలో ఉన్న ప్రాజెక్టు లే కాకుండా విద్యార్థులు స్వతహాగా సొంత ఆలోచన విధా నంతో తయారు చేసే విధంగా ఆసక్తి కలిగించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టు ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం రోబో అవసరం, ప్రకృతి వైపరీత్యలను ముందుగానే కనుగోవడం గూరిం చి రూపొందించిన విధానం చాలా బాగుందన్నారు. వీటితో పాటు టెక్ ఫెస్ట్ లో సేంద్రియ ఉత్పత్తుల ద్వారా పండించిన ధాన్యాలు, తృణధాన్యాల వాడకం, ఆరోగ్యం, గ్లోబల్ వార్మింగ్ తదితర వాటితో పాటు వివిధ పండుగల గురించి వివరిస్తూ ప్రాజెక్టులు ప్రదర్శిం చడం అభినందనీయమన్నారు. ప్రజలు మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను పారద్రోలి శాస్త్ర సాంకేతికతను పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థులలో విజ్ఞానం, మేధస్సు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్న గమ్యాన్ని చేరడానికి సాధ్యం అవుతుందన్నారు. పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూల మానవుని యొక్క మనుగడ, అభివృద్ధి, రాబోవు తరాలకు అనుగుణంగా ప్రకృతిని కాపాడడం కోసమే విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులకు వివరించి, వాటిని సిద్ధం చేయించి, ప్రదర్శన చేయించామన్నారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను తిలకించడానికి వివిధ పాఠశాల విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి నందకుమార్, అకడమిక్ డైరెక్టర్లు స్మిత, నందిత, హెచ్ఎం గాయిత్రి, ఎఓ భాస్కర్, ఎహెచ్ఎంలు విజయేంద్ర, శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆలోచనలే ప్రపంచ ఆదర్శాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మహనీయుల ఆలోచనలే ప్రపంచ ఆదర్శాలుగా నిలవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేసులు పేర్కొన్నారు. స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగపు ఆధ్వర్యంలో జరిగిన విఖ్యాత ఆంగ్ల కవి జాన్ కిట్స్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అతి చిన్న వయసులోనే రచనల్లో అద్భుతాలు సృష్టించి, ప్రపంచ ఆంగ్ల సాహిత్యంలో చెరగని ముద్రవేసిన జాన్ కిట్స్ అబ్రహాం మహనీయుడన్నారు . సాహిత్యం మానవాళి జీవన గమనాన్నే మార్చేస్తుందని చాటి చెప్పిన జాన్ కిట్స్ రచనల్ని విద్యార్థులందరూ అధ్యయనం చేయాలన్నారు. సాహిత్య పఠనం, మనుషుల జీవితాన్నే మార్చేస్తుందని కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ఎం.ఆర్. ఉపేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు రంగనాయకులు, యన్ సి సి ఆఫీసర్ సరస్వతి,ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డా.శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూపురంకు చేరిన హంద్రీనీవా నీరు

### - ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవ పై సర్వత్రా హర్షం

ప్రజాభూమి, హిందూపురం

దాదాపు ఆరేళ్ల తర్వాత హంద్రీనీవా కాలువ ద్వారా నీరు హిందూపురం నియోజకవర్గానికి చేరుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపి నియోజకవర్గ రైతాంగం కోసం పట్టుదలతో నీటిని తీసుకొచ్చారు. ఇందులో భాగంగా ఆదివారము ఉదయం 11 గంటలకు హిందూపురం రూరల్ మండల పరిధిలోని రాచపల్లి వద్ద కాలువలో గంగపూజ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ బాలాజీ పేర్కొన్నారు.

హిందూపురం నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ%శీ%తో పాటు పట్టు పరిశ్రమ,పాలసీతీకరణ రంగాలపై ఎన్నో రైతు కుటుంబాలు ఆధారపడ్డాయని .... తద్వారా ఆయా రైతాంగానికి ఎంతో దోహ పడుతుందని తెలిపారు. ఈ గంగపూజ కార్యక్రమానికి రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలని..... ఎన్డీఏ కూటమినేతలందరూ రావాలని బాలాజీ కోరారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవపై హర్షణీయమని రైతులు పేర్కొంటున్నారు.

## ఉపాధి హామీ పని కొత్త పుస్తకాల కోసం నమోదు చేసుకోండి

### ఎ పి ఒ హరి: బి.మఠం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలంలోని రైతులు మరి ఎవరైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పతకం ద్వారా కరువు పనులు చేయాలనుకుంటే పుస్తకాల కోసం నమోదు చేసుకోవాలని ఎ పి ఒ హరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎవరైనా కొత్తగా కరువు పని చేయాలంటే కొత్త పుస్తకాల కోసం నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకోక మునుపే మీ ఇంటిలో ఎంతమంది అయితే 18 సంవత్సరాలు నిండిన వారు ఉండి, ఉంటే వారందరికీ పోస్ట్ ఆఫీస్ నందు అకౌంట్ చేసుకొని, అకౌంట్ పుస్తకము, మీ ఆధార్ కార్డు నఖలు తీసుకొని బ్రహ్మంగారి మఠం లోని ఆఫీస్ నందు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒక వేళ గతంలో మీ దగ్గర ఉపాధి పుస్తకం ఉండి, మీరు పనికి వెళ్ళక పోతే, మీదగ్గర ఉన్న పాత పుస్తకం, అకౌంట్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని వచ్చి రెన్యువల్ చేసుకోవాలని ఆయన అన్నారు. కాబట్టి మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి ఉపాధి హామీ పుస్తకాలు పొందాలని తెలిపారు.

# సహ విద్యార్థినికి సరుకుల వితరణ!

ప్రజాభూమి, కామవరపుకోట




ప్రపంచ స్కౌట్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22న జరుపుకుంటారు. స్కౌట్ ఉద్యమాన్ని స్థాపించిన లార్డ్ రాబర్ట్ బాడెన్-పావెల్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని జిల్లా స్కౌట్స్ మేనేజర్ బిరుదు గడ్డ నాగేశ్వరరావు అన్నారు . స్కౌట్/గ్రైడ్ వాగ్దానాన్ని పునరుద్ధరించడం ద్వారా మరియు స్కౌట్/గ్రైడ్ 'బి ప్రిపేర్' అనే నినాదాన్ని దృష్టిలో ఉంచుకోవడం ద్వారా స్కౌట్స్ ప్రపంచ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా రావికంపాడు ఉన్నత పాఠశాల స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు స్కౌట్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్కౌట్ విద్యార్థులు గ్రామం లోని "ఏలేటి జ్యోతి " అనే అమ్మాయికి(వారం క్రితం జరిగిన యాక్సిడెంట్ లో కాలు తీసివేశారు )నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఈ సందర్భంగా అందజేశారు. తర్వాత హెల్మెట్ ధరించమని వాహన చోదకులకు " స్వీట్స్ " ఇచ్చి చెప్పడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు భీమరాజు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెత్తను సేకరించండి - సంపద సృష్టించండి - డివిజనల్ పంచాయతీ అధికారి రజావుల్లా

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రమునకు తరలించి, సంపద సృష్టించే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఫలవంతమైన కృషి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి రజావుల్లా అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా శనివారం బుట్టాయగూడెం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలను జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి రజవుల్లా, విస్తరణ అధికారి నిఖిల్ మధు శరణ్ సందర్శించారు. ఆయా పంచాయతీలలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాల తీరు, ఇళ్ల నుండి చెత్త సేకరణ విధానం, తదితర పారిశుద్ధ్య అంశాలను పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. కొన్ని గృహముల వద్ద జరుగు చెత్త సేకరణను స్వయంగా పరిశీలించి గృహ యజమానులతో మాట్లాడి, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చెత్త నుంచి తయారైనటువంటి సంపద( వర్మీ కంపోస్ట్)ను స్వయంగా పరిశీలించారు. డివిల్ పిఒ వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జ్యోతి, గ్రామ కార్యదర్శి దేవ ప్రియుడు, తదితరులు ఉన్నారు.

## రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ కవలల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు భీమరాజు

ప్రజా భూమి, కామవరపుకోట




ప్రపంచ కవలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ రాజు అన్నారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు కామవరపుకోట మండలం నందు ప్రపంచ కవలల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ పాఠశాలలో నాలుగు జంటలు అనగా 8 మంది కవల పిల్లలు వేరువేరు తరగతుల్లో ఉన్నారు. వారిని ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు వీరిని పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేతిన శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కూడా అభినందించడం జరిగింది. ప్రపంచ కవలల దినోత్సవం అనేది మొట్టమొదటిసారిగా పోలాండ్ లో 1976 సంవత్సరంలో జరిగింది ఫిబ్రవరి 22వ తేదీన జరిగింది అని సందర్భంగా తెలియజేయడం జరిగింది.కవలలుగా పుట్టడం అనేటటువంటిది ఒక అదృష్టం అని అని చెప్పేసి ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడం జరిగింది. గుర్రం బాల రాముడు గుర్రం బాల లక్ష్మణుడు గంగ బిందు హారిక గంగ బిందు హర్షిత ఏలేటి అజయ్ ఏలేటి విజయ్ పేరాబత్తుల గ్రీష్మశ్రీ పేరాబత్తుల గీతాశ్రీ వీరందరిని పలువురు అభినందించారు.

# రాచన్న గూడెం లో టిడిపి నాయకులు ఎమ్మెల్సీ ప్రచారం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం పంచాయతీలోని పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్ డి ఏ కూటమి నాయకులు. కూటమి ప్రభుత్వం నిర్ణయించిన వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ వీరు ఎంతో ఉత్తమమైన వ్యక్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉండే లోటుపాట్లు పూర్తిగా గుర్తించిన వ్యక్తి సమస్య పరిష్కారం చేయగల సమర్థుడు కాబట్టి మీరు రాజశేఖర్ కు 1 నెంబర్ లో వారికి ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో రచన్నగుడెం గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పులుమెులు శివాజీ మండల తెలుగు యువత సెక్రటరీ పేరు బోయిన దాము ,ఎంపీటీసీ పూసం ఉదయ్ కుమార్, నాయకులు బరగడ రాజు, చిక్కాల రామకృష్ణ, బీసీ సెల్ తోట పండు, జనసేన పార్టీ గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ కుంజ్జా రమేష్, నాయకులు వీరమల్ల శ్రీను, సంకురు, లక్ష్మణరావు, పాల్గొన్నారు.

# జామాయిల్ కలప మాటున మారుజాతి కలప తరలింపు?

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఏజెన్సీ ప్రాంతం నుండి జామాయిల్ కలప మాటున మారుజాతి కలపను తరలించుకుపోతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలకు శనివారం ఉదయం జామాయిల్ కలపతో వెళుతున్న ఒక ట్రాక్టర్ బుట్టాయిగూడెం సాయిబాబా గుడి సెంటర్లో తిరగబడటంతో బయటపడిన కలప దుంగలు బలాన్ని ఇస్తున్నాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సాయిబాబా గుడి సెంటర్లో శనివారం ఉదయం జామాయిలు కలప లోడుతో ఒక ట్రాక్టర్ మితిమీరిన వేగంతో వెళుతూ, రోడ్డుపై బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో జామాయిల్ కలప క్రింద ఉన్న వేరే జాతి కలప దుంగలు బయటపడ్డాయి. ఈ విషయమంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో, అక్రమ కలప రవాణా విషయం బట్టబయలు అయింది. ఈ అక్రమ రవాణా పద్ధతిని చూసి ప్రజల అవాక్కయ్యారు. దీనిపై అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా, సంఘటన పై విచారణ జరుగుతుందని సమాధానం ఇచ్చారు.





## భీమవరం గునుపూడి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన డిప్యూటీ కమిషనర్.

ప్రజా భూమి భీమవరం

భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం,నందు ఈనెల 24వ తేదీ నుండి జరగబోవు వార్షక శివరాత్రి కళ్యాణ మహొత్సవముల సందర్భముగా ఏర్పాట్లను శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖడిప్యూటీ కమిషనర్ డి.యల్ .వి.రమేష్ బాబు, ఉపకమీష నరులు పరిశీలించారు.. ఈ పర్యవేక్షణలో ఈ.వి. సుబ్బారావు, డి.ఈ.ఒ, భీమవరం, వి.వెంకటేశ్వరరావు, తనిఖీదారు,కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.





# ఈ కార్యాలయంరైతు భరోసా కేంద్రమా- రైతు సేవా కేంద్రమా

ప్రజా భూమి ముద్దనూరు




ప్రభుత్వ మారి దాదాపు 8 నెలలు కావస్తున్న కొన్ని ప్రభుత్వ కార్యాలయం ఆరు నెలల క్రితం పేరు మార్చిన గత ప్రభుత్వం పెట్టిన పేర్లతోనే ఇప్పటికీ కొన్ని కార్యాలయాలు నడుస్తున్నాయి అన్నదానికి ఓ నిదర్శనమే ఇది, స్థానిక స్టేట్ బ్యాంకు వెనకాల ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటికి రైతు సేవా కేంద్రాలుగా పేర్ల మార్చారు. అయినా స్థానిక వ్యవసాయ అధికారులు కార్యాలయాల పేర్లు మార్చకుండా నిర్లక్ష్యం వహిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. పైన ఈ బోర్డును చూసిన కొందరు స్థానికులు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను రైతు సేవ కేంద్రాలుగా పేరు మార్చాలని ఆదేశించినఎంత నిర్లక్ష్యంగా పేరు మార్చకుండానే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని విమర్శించుకుంటున్నారు. అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చి పార్టీ మొక్కలను తొలగించి శుభ్రం చేయించుకుని ఉండాలని అలాగే ఇకనైనా పేరు మార్చాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

# రోడ్డు విస్తరణలో నష్టపోయిన రైతుల సమావేశాన్ని జయప్రదం చేయండి

## కరపత్రాలు ఆవిష్కరించిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు

ప్రజా భూమి:బ్రహ్మంగారి మఠం



కడప జిల్లా బి.మఠం మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూముల పోతున్న రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ఈనెల 24వ తేదీన మల్లేపల్లి లో రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జయప్రదం కోసం శనివారం కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శివకుమార్ మాట్లాడుతూ...

రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూముల్లో రోడ్లు వేయడం చాలా దుర్మార్గకరమైందని ఆయన తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూములకు సంబంధించి సాంకేతిక లోపం తో సమస్యలు ఉండడంతో వాటిని పరిష్కరించి రైతుల భూములు పోతున్న రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నేషనల్ హైవే లో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారందరికీ నష్టపరిహారం ఇప్పించే బాధ్యత మాది అని చెప్పిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఏమయ్యారని వారు తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు పోతున్న వారికి అందరికీ జిల్లా రెవిన్యూ అధికారులు మండల రెవెన్యూ అధికారులు నేషనల్ రోడ్డు హైవే అధికారులు చర్చించి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి లేని పక్షంలో రైతులను కలుపుకొని దశల వారి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. 24వ తేదీన మల్లెపల్లిలో జరగబోయే సమావేశాన్ని రైతులు, గ్రామస్తులు, మేధావులు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు గోవింద్, అజయ్, ప్రసాద్, కార్యకర్తలు ఆంజనేయులు, చిన్నప్ప, వీరనారాయణ, బిగ్ బాస్, సోమిరెడ్డిపల్లి అరవింద్ లు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కళ నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయము

ప్రజాభూమి ముద్దనూరు



పేద ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం మరింత అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని హౌసింగ్ ఈ,ఈ, గురు ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని పేదలకు ప్రభుత్వ గృహాలు మంజూరయ్యి ఇంకా పూర్తికాని వాటికి అదనపు సహాయం చేస్తుందని అన్నారు. వీరిలో బిసి లకు(చేనేత ), %ాజు/ారు% లు కుల ధ్రువీకరణ పత్రం తీసుకుని మీ యొక్క సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని సంప్రదించి ఈ అదనపు ఆర్థిక సహాయంతో తమ సొంత ఇళ్లను పూర్తి చేసుకోవాలన్నారు. ఇన్చార్జి హౌసింగ్ ఏఈ గురు రాజా తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి కోరుకున్న టిడిపి నాయకులు గోవిందపురం నానిని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, గోవిందపురం అనువంశిక వైద్యులు గొట్టిముక్కల వెంకట వల్లి సుబ్రహ్మణ్యం (నాని) గత కొద్ది రోజుల క్రితం రాజానగరం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లారు. కొంతమూరు వద్ద కేశవ ఎమర్జెన్సీలో వైద్యం చేయించుకుని ప్రాణాపాయం నుండి బయటపడి తొందరగా కోలుకున్న నాని రాజు జగ్గంపేట ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శనివారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాజపూడి సర్పంచ్ బుసాల విష్ణు, కమ్మెల దుర్గాప్రసాద్, మారిశెట్టి రాధా, రాయి సాయి, బోండా రాజేష్, వెలిశెట్టి శ్రీను, వెలిశెట్టి బుజ్జి, మండపాక అప్పన్న దొర, కొంద్రోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ డే వారోత్సవాలనూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురంలోని కమల హైస్కూల్లో సైన్స్ డే వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు బహు మతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభం సిఎల్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుండాల ముక్తేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరిం చేలా, తయారు చేసేలా ఆలోచనలు ఉండాలన్నారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ డే నువిజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పి పుల్లయ్య, జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి ఓబినబోయిన రామాంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్ నిజాయతి

**ఆటోలో మరిచిపోయిన 10 కాసుల బంగారు నగలతో ఉన్న బ్యాగ్ ను పోలీస్ లకు అందచేత.**

**పెదపూడిఆటో డ్రైవర్ రామకృష్ణ ను అభినందించి సన్మానం చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ.**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా అన్నవరంకు చెందిన ఊర సుధ తన కుటుంబ సభ్యులతో నిన్న కాకినాడలో బంధువుల వివాహంమునకు హాజరై తిరిగి ఈరోజు ఉదయం అన్నవరం వెళ్ళడానికి గాను సర్పవరంలో దిగి, ఆటోలో నగలతో ఉన్న బ్యాగ్ మరచిపోయారు.ఆటోలో బ్యాగ్ మరిచి పోయిన విషయం తెలుసుకుని, వెంటనే సర్పవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.వెంటనే సర్పవరం ఎస్సై పి.శ్రీనివాస్ కుమార్, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆటోను పెదపూడిలో గుర్తించి, పెదపూడి ఎస్సైకి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పెద్దపూడి ఎస్సై కె.రామారావు వెంటనే ఆ ఆటో గురించి వెతకడం తెలుసుకున్న డ్రైవర్ రామకృష్ణ తన ఆటోలో వదిలివేసిన బ్యాగ్ ను గుర్తించి పెదపూడి ఎస్సైకి అందజేశారు.బంగారం నగలతో ఉన్న బ్యాగ్ ను స్వాధీనం చేసుకుని సుధకు ఎస్పీ ద్వారా అందజేసినారు.నిజాయితీతో నగల బ్యాగ్ ను తిరిగి అందజేసిన పెదపూడికి చెందిన ఆటో డ్రైవర్ యర్రంశెట్టి రామకృష్ణను జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించి సన్మానించారు.తాము ఆటోలో వదిలేసిన నగల బ్యాగును బాధ్యతతో వెతికి తమకు అప్పగించిన సర్పవరం పెదపూడి పోలీసులకు,కాకినాడ జిల్లా ఎస్పీ, ఆటో డ్రైవర్ రామకృష్ణ, ఊరా సుధ, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డా ఆదినారాయణ చేగుండె కవాట వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక టీమ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు డా ఆదినారాయణ చేగుండె కవాట వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూగుండె కవాట వ్యాధి అవగాహన దినోత్సవం ఫిబ్రవరి 22 తేది న జరుపుకుంటామని,గుండ వ్యాధి భారాన్ని తగ్గించడానికి హార్ట్ వాల్వ్ వ్యాధులు- ప్రమాద కారకాలు, లక్షణాలు, గుర్తింపు మరియు చికిత్స - గురించి అవగాహన పెంచడానికి అంకితం చేయబడిన వార్షిక దినోత్సవం అని తెలిపారు. నోటి ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తే మన గుండె ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చని తెలిపారు.డా ఆదినారాయణ మాట్లాడుతూ గుండె కవాట వ్యాధులు ఈ క్రింది కారణాల వల్ల సంభవిస్తాయని వయసు పెరగడం వలన గుండె కవాటాలలోకాల్షియం పేరుకుపోవడం,కొరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండె కణజాలాలను బలహీన పరుస్తుందని ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా పేరుకుపోవడంరేడియేషన్ ఎక్స్పోజర్ వంటివి ప్రధాన కారకాలని అన్నారు.గుండె కవాట వ్యాధులలో సాధారణంగా కనపడే లక్షణాలు..వ్యాయామంతో ఛాతీలో నొప్పి (యాంగిన )శ్వాస ఆడకపోవడం (డిస్నియా)అలసటపని చేస్తున్నప్పుడు తలతిరుగుతున్నట్లు లేదా మూర్ఛపోతున్నట్లు అనిపించడంక్రమరహిత హృదయ స్పందనలు (అరిథ్మియా) లేదా గుండె దడ అసాధారణ రక్తపోటుస్థాయిలుచీలమండలు లేదా కాళ్ళ వాపులు వంటి లక్షణాలు కనపడితే వెంటనే కార్డియాలజిస్ట్ కి చూపించుకోవాలని కోరారు.

## ఆవులను కోల్పోయిన 16 మంది రైతులకు న్యాయం చేయండి

### - బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం రూరల్ మండలం లింగంపర్తి , ఏలేశ్వరం, తిరుమాలి, పేరవరం, ఉన్నటువంటి ఈ సమస్యలలో భాగంగా 16 మంది రైతులు వారి పాడిఆవులను కోల్పోయారు. పోలీస్ వారి ఎఫ్ఐఆర్లో ఒకనిందుతున్న కేసు ఫైల్ చేశారు పోలీసు వారు ఇన్విస్టిగేషన్ చేసి మిగతా దోషాలు కూడా శిక్షించాలని దొంగతనం జరిగిందని ఎఫ్ఐఆర్లో రాశారే తప్ప ఆవుల్ని చంపేశారని రాయలేదు. లింగపర్తి గ్రామ నాయకులు గెడ్డం. సత్తిబాబు భారతీయ జనతా పార్టీజిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ రైతులు తెలియజేశారు. వారు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఎస్ ఐ కి తెలియజేశారు. ఎస్పీ దృష్టి కి కూడా తెలియజేస్తాను.అనితెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డి పి ఓ రవికుమార్



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామపంచాయతీ పరిధిలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాని కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్ శనివారం సందర్శించారు. చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామాలలో పరిశుద్యముపై సంభదిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తడి చెత్త పొడి చెత్త తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కేవీ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి వర్మ సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల కీర్తిని నిలపాలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి రూపాయి రూపాయి సంపాదించి పిల్లలను చదివిస్తున్నందున విద్యార్థులు బాగా కష్టపడి చదువుతూ వారి కీర్తిని నిలపాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక స్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ చదువు, కెరీర్, ఉద్యోగం గురించి మాత్రమే ఆలోచించి దానికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ దశలో ఎంత కష్టపడి చదివితే భవిష్యత్తు అంత బంగారంలా ఉంటుందని అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ స్వామి మాట్లాడుతూ పరీక్షల పట్ల అనవసర భయాలు, ఒత్తిడి ఉండరాదు అని అన్నారు. ప్రశ్నపత్రంలో ముందుగా తెలిసిన ప్రశ్నలకు జవాబులు రాసి అనంతరం ఇతర ప్రశ్నల పట్ల ఆలోచించి వ్రాయాలని అన్నారు. ప్రిన్సిపల్ రోజి లిల్లీ మాట్లాడుతూ పరీక్షల సమయంలో బాగా చదవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు . అధ్యాపకులు కూడా విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు.

## రోటరాక్ట్ క్లబ్ అద్వర్యంలో యూత్ లీడర్షిప్ వర్క్ షాప్



గండేపల్లి ప్రజా భూమి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులలో నాయకత్వాన్ని ప్రేరేపించేందుకు వికక్షిత్ భారత్ చొరవ కింద ఆదిత్య యూనివర్సిటీ సూరంపాలెంలో గల రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో యూత్ లీడర్షిప్ కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ లెక్చరర్ మోటివేషనల్ స్పీకర్ సలాది శ్రీరామ చంద్ర మూర్తి, సర్కిల్ ఇన్స్పెక్టర్ పెద్దాపురం %ఉ% పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్ ఆర్ అంక బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకత్వం ప్రేరణ మరియు దేశ నిర్మాణంపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు.విద్యార్థుల వ్యక్తిగత మరియు వృత్తిపరమైన వృద్ధికి సాధికారత గల అంశాలను గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్,ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ,రిజిస్టర్ డా.జి సురేష్,డీన్ క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ వి సత్యనారాయణ,అసోసియేట్ ప్రొఫెసర్ డా.వర ప్రసాద్, రోట్రాక్ట్ క్లబ్ సభ్యులు వివి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

## వైభవంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు




ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడోసారి లయన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎమ్మెస్ బాలగంగాధరరావు మాట్లాడుతూ 1974లో జగ్గంపేటలో గోలి శ్రీరాములు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ స్థాపించడం జరిగిందన్నారు. 1975 ఫిబ్రవరి 22 న చార్టర్ అయిందని 2025 ఫిబ్రవరి 22 న అనగా ఈ రోజు కాకినాడ లయన్స్ క్లబ్ ద్వారా స్పాన్సర్ అయింది అన్నారు. 2000 లో కోడూరి రంగారావు ప్రెసిడెంట్ టైమ్ లో సిల్వర్ జూబ్లీ అయిందన్నారు. జగ్గంపేట లయన్ క్లబ్ కు మూడుసార్లు ప్రెసిడెంట్ గా చేయడం, ప్రస్తుతం నా ఆధ్వర్యంలో ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుగడం, ఆనంద దాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఈశ్వర్ కుమార్ జెండా ఊపి గోల్డెన్ జూబ్లీ పిన్ తయారుచేసి ప్రారంభించారు. జగ్గంపేటలో లయన్స్ బాలా విజ్ఞాన కేంద్రం, లయన్స్ కమ్యూనిటీ హాలు పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు. లైన్స్ క్లబ్ కార్యదర్శి పద్మావతి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్ బాబు, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్, ఫస్టు వైస్ గవర్నర్ వజ్ర కోటేశ్వరరావు, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ శ్రీనివాసరావు, కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ కొత్త కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవారి సన్నిధిలో యనమల



ప్రజా భూమి, తుని

రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో తులతూగాలని,అదేవిధంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్ర ఒడ్డెక్కాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నానని మాజీ ఆర్థిక మంత్రి తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.శ్రీవారిని దర్శించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడిన యనమల ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని, ఇది గాడిన పడి ప్రజా అవసరాలను తీర్చే విధంగా ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్న యనమల ఇదేసందర్భంలో ప్రజలపై బారం పెరగకుండా ఆదాయ వృద్ధి సాధన తప్పదన్నారు ఓవైపు ఆర్థిక సంక్షోభం,మరో వైపు ప్రజా అవసరాలు ఎక్కువగా కనిపిస్తున్నాయనన్నారు.అటు ప్రజల కష్టాలు తీరాలన్నా, ప్రభుత్వ ఇబ్బందులు తీయాలన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండవల్సిందేనని యనమల అన్నారు అందుకే ఆయన ఆశీసుల కోసం శ్రీవారిని దర్శించుకున్నానని ఆయన చెప్పారు.సమస్యలు. ఇప్పటికి ఇప్పుడే తీరవన్నారు, ఖాళీ అయిన ఖజానాను ఆర్థిక వనరులతో నింపాల్సి ఉంటుందని వీటినన్నింటినీ భగవంతుడి ఆశీర్వాదం ఉంటేనే గట్టెక్కగలమన్నారు. తిరుమల భక్తుల మనో భావాలకు అనుగుణంగా పాలకవర్గం అధికార్లు చేస్తున్న కృషిని యనమల అభినందించారు అంతకు ముందు .తిరుపతికి చేరుకున్న యన మలకు తెలుగు దేశం నాయకులు ఘనస్వాగతం పలికారు.అనంతరం తిరుమలకు చేరుకున్న యనమల శ్రీవారిని దర్శించుకున్నారు.ఈయన వెంట సీనియర్ తెలుగు దేశం నాయకులు ఉన్నారు

## పాతగయ క్షేత్రంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం టౌన్ లో గల శ్రీ కుక్కుటేశ్వర రాజరాజేశ్వరి అమ్మవారు ఆలయ ఉద్యోగస్తులను కలిసి %మీజ% ఓటు అభ్యర్థించడం జరిగింది. అదే విధంగా శివరాత్రి ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో పరిశీలంచడం జరిగింది. ఈ నెల 24 నుండి 28 వరకూ శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతాయని, 26 వ తారీఖున మహా శివరాత్రి, రాత్రి 8 గం.లకు లింగోద్భవ కాలాభిషేకం, 27 న రథోత్సవం మరియు 28 తెప్పోత్సవం మరియు శ్రీ పుష్పోత్సవం జరుగునని తెలిపారు. స్వామి వారి దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు భక్తులు పడకుండా, తోక్కుసులాటలు లేకుండా ఉండేలా గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలో రివ్యూ కూడా జరిగిందని, అధికారులు, పోలీస్ వారు మరియు అన్నీ పార్టీలకు సంభందించిన వాలంటరీస్ భగవంతుడు కార్యక్రమం కాబట్టి భక్తులకు సేవ చేయడం, కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో శివరాత్రి రోజు భక్తులకు అన్నీ సౌకర్యాలు కల్పించి దర్శనాలు కల్పించే విధముగా చేస్తున్నారు వారందరికీ కూడా ధన్యవాదములు తెలియజేస్తూ ఆ స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని కోరుచున్నామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014-19 సమయంలో ఆలయ అభివృద్ధికి గౌరవ చంద్రబాబు నాయుడు గారి సహకారంతో 10కోట్లు రూ.లు %ణూ=% తయారు చేసి ఇవ్వడంతో మొదట విడతగా 2కోట్ల 70లక్షలు నిధులు రావడం జరిగింది. దానితో పురుహూతీలు కోసం క్వార్టర్స్ నిర్మాణం, కోనేరు అభివృద్ధి, ఆలయ లోపల అంతా గ్రానేట్ ఫ్లోరింగ్ చేయడం జరిగింది, స్వామివారి అతి పెద్ద తోరణం నిర్మాణం చేయడం జరిగింది. ఆలయానికి అనుకుని ఇక్కడ బిల్డింగ్ కలిగి రూమ్స్ ఉండేవని, అవి రూమ్స్ పరిస్థితిలో కాకుండా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అన్నీ కూడా ఆ రూమ్స్ లో జరిగేవి, వాస్తురీత్యా కరెక్ట్ కాకుంటే పర్మిషన్ లేకపోయినా సరే భక్తులు మేము అంతా కలిసి 5అంతస్తులు ఉన్న బిల్డింగ్ తొలగించడం జరిగింది. ఆ స్థలంలో మహిళలకు ఉపయోగపడే విధంగా చేయడమే కాకుండా, ప్రతీ పౌర్ణమికి చండీయాగం పేదలకు 100 రూ.లకే చేసుకునేలా కల్పించడం జరిగింది. స్వామి వారి యొక్క చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసేలా వెబ్ సైట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేపూడి సూర్య ప్రకాష్, కౌన్సిలర్ అల్లవరం నగేష్ కోళ్ల బంగారు బాబు రాయుడు శ్రీనుబాబు ఏలేరు నీటి సంఘం అధ్యక్షులు సోము సత్యనారాయణ, కొరుప్రోలు శ్రీను సురవరపు సురేష్, రావుల రవి, మసకపల్లి రాజా, కోడిగుడ్ల పెద్దబాబు, అడ్డూరి శ్రీనువాస్, కర్నాసుల రాజా, , మరియు రాయవరపు తిరుమలరావు, మొల్లి మరిడి రాజు, గొడుగుల సూరిబాబు, రొంగల వీరబాబు, వరద సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు డిఎస్పి ఆర్డిఓ పరామర్శ. :మెరుగైన వైద్యం కోసం ఆదేశాలు.



ప్రజాభూమి, రామచంద్రపురం.

రోడ్డు ప్రమాదనికి గురైన క్షతగాత్రులను రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల రామచంద్రపురం డిఎస్పి రఘువీరులు పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ కు సూచించారు ఈమేరకు శనివారం రామచంద్ర పురం మండలం ద్రాక్షారామం పోలీస్ స్టేషన్ సమీపంలో తోటపేట నుండి కె. గంగవరం మండలం మసకపల్లి గ్రామము వెళుతున్న మినీ లారీ వేగాయంపేట విజయ కుమార్ చర్చి సమీపానికి చేరేసరికి మినీ లారీ డ్రైవర్ వాహనాన్ని ను వేగంగా నడపడం వల్ల వ్యాన్ యొక్క వెనుక భాగం చక్రాలతో ఉన్న ఉన్న యాక్సిల్ విరిగి పోయి లారీలో ప్రయాణం చేస్తున్న సుమారు 39 మంది వ్యాన్ లో నుండి కింద పడిపోయారు. క్షతగాత్రులను వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు.ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రెవెన్యూ డివిజనల్ అధికారి, దేవరకొండ అఖిల , సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, రఘువీర్ లు పరామర్శించి క్షతగాత్రులకు మనోధైర్యాన్ని కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను, సిబ్బందిని ఆదేశించారు .అదేవిధంగా క్షతగాత్రుల యొక్క పరిస్థితి ఎప్పటి కప్పుడు ఆమెకు తెలియ చేయజేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ను ఆదేశించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం...



ప్రజాభూమి గోకవరం

ఈ నెల 27 జరిగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని, గోకవరం మండల బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర కోరారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు మేరకు, కూటమి శ్రేణులు శనివారం గోకవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఎంపీడీఓ, ఏంఆర్ఓ, ఏంఈవో, వెలుగు, పోస్ట్ ఆఫీస్, పంచాయతీ కార్యాలయం, గవర్నమెంట్ హాస్పటల్, పశువుల హాస్పటల్, ఎంపీపీ స్కూల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, దాసరి ధర్మ రాజు హైస్కూల్, రాజా, ద్రోణ, జ్ఞాన సరస్వతి స్కూల్స్, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లి పట్టభద్రులను నేరుగా కలిసి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, కావున కూటమి అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సత్తి వెంకట రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, మాజీ ఉపాధ్యక్షులు బత్తులు వెంకన్న బాబు, ఉపాధ్యక్షులు అడపా సతీష్, అంబటి ప్రసన్న, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వర రావు, మండల కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, యువ నాయకులు ఉంగరాల మణి రత్నం, కార్యకర్తలు మామిడి వీర వెంకట సత్యనారాయణ, కటకం బురేశ్వర రావు, కరీబండి వెంకటేశ్వర రావు, టిడిపి నాయకులు మేడిశెట్టి వీరబాబు, చిటికెల పాండు, జనసేన నాయకులు ప్రగాఢ ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధగయను బౌద్ధులకే స్వాధిన పరచాలి

ప్రజాభూమి అమలాపురం



బుద్ధగయను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా బౌద్ధులకే స్వాధిన పరచాలని డిమాండ్ చేస్తుడాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గంలో ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారము బౌద్ధుల శాంతి ర్యాలి నిర్వహించారు. అనంతరం కలెక్టర్కి వినతిపత్రం అందజేశారు పవిత్ర మైన బుద్ధ గయ ప్రాంగాణంలో కర్మ కాండలు పిండ ప్రదానాలు నిషేదించాలని బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర స్థలం బుద్ధగయ అని భారతీయ బౌద్ధ వారసత్వం సంస్కృతి క సంపదను కాపాడ వలసివుందని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్టులు,అంబేద్కర్ వాదులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా రాజశేఖరంని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### శాసనసభ్యులు వనమాడి కొండబాబు

ప్రజా ప్రతినిధి కాకినాడ

పట్టభద్రులంతా కూటమి అభ్యర్థి రాజశేఖరంని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ముందడుగు వేయాలని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు శనివారం జగన్నాథపురం సిఎస్ఐ చర్చి నందు పాస్టర్ ఫెలోషిప్ సభ్యులతోనే మరియు రామారావు పేట నందు జయలక్ష్మి కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ ఖాతాదారుల వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గంతో సమావేశమై కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు పట్టభద్రుల ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పట్టభద్రులకు కూటమి ప్రభుత్వం చేస్తోన్న మంచిని వివరిస్తూ, భవిష్యత్తులో పట్టభద్రులకు మరింత మంచి జరగాలంటే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని పట్టభద్రులంతా అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన ప్రాముఖ్యతని వివరిస్తూ, ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల శాతం పోలయ్యే విధంగా పట్టభద్రులందరిలో చైతన్యం కల్పించేందుకు కృషి చేయాలని, శాసన మండలిలో కూడా కూటమి ఆధిక్యతను పెంచేందుకు పట్టభద్రులు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి బ్యాంకు ఖాతాదారుల వెల్ఫేర్ సొసైటీ బోర్డ్ చైర్మన్ గంగిరెడ్డి త్రినాధరావు, డైరెక్టర్లు కే. గౌరీ శంకర్రావు, చింత సుబ్బారావు, పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు జె పి ఈ ఎఫ్ సెక్రెటరీ పాస్టర్ సుందరం, సింహాద్రి, మోస ఐజాక్, రత్న కుమార్, ఎం. విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన తుమ్మలపల్లి

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం రామవరం గ్రామం లో పైడి మణికంఠ పెళ్లి వేడుకకు హాజరయ్యి ఆశీస్సులు అందచేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.. ఈ కార్యక్రమం లో రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, జగ్గంపేట యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, మండపాక బాప్పన్నదోర, మండపాక శ్రీకాపు, మాదారపు వీరబాబు, సూరపురెడ్డి నరేష్,మోటిపల్లి మధు ఇతరులు పాల్గొన్నారు

## రాప్తాడు వద్ద రైతు బడి అగ్రీ షో కు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి .




ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం: రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు జాకీ స్థలంలో ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రి షో వ్యవసాయ ప్రదర్శనకు రాష్ట్రమంత్రి సవితా , ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , టీడీపీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,అధికారులు హాజరయ్యారు. అంతకు ముందు రైతు బడి వ్యవసాయ ప్రదర్శన కేంద్రాన్ని మంత్రి సవితా, ఎమ్మెల్యేలు పరిటాల సునీత,కాల్వ శ్రీనివాసులు ,పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి టీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యవసాయ ప్రదర్శనలో వ్యవసాయ పరికరాలు,డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ పెస్టిసైడ్స్ తదితర యూనిట్లు తిలకించి వాటి ఉపయోగాలు కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

## ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

### -ఉపకారాగార తనిఖీలో న్యాయమూర్తి మానిపాటి శ్రీధర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ వాదులను ఏర్పాటు చేసుకోలేని ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్విని యోగం చేసుకోవాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అలాగే నిందితులతో ఏ ఏ నేరాలు చేసి జైలుకు వచ్చారు, నేరాలు ఎందుకు చేయాల్సి వచ్చింది, నేరాలు చేయడం వల్ల చోటుచేసుకునే ఇబ్బందులు తదితర అంశాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు నేరుగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయస్థానాలు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న నిందితులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఉపకారాకారంలో అందుతున్న సౌకర్యాలు తదితరాంశాలపై న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారాధికారి హనుమప్ప, న్యాయవాదులు సదాశివరెడ్డి, ప్రసాద్ రెడ్డి, నవేరా, భాగ్య, పారా లీగల్ వాలంటీర్ సురేష్, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను ప్రారంభించిన చైర్మన్.

### ఉత్సవాల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వం.

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.



ప్రజా భూమి, లేపాక్షి శిల్పకళారామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి నిర్వహించనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ శనివారం ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన భూమిక వహిస్తున్న రథానికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని సర్పంచ్ ఆదినారాయణ, అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్ తదితరులు షెడ్డు నుండి రథాన్ని బయటకు తీసుకువచ్చారు. బస్టాండ్ ప్రాంతానికి లాగుకు వచ్చారు. అనంతరం రథానికి అవసరమైన మరమ్మత్తు పనులను చేపట్టారు. అదేవిధంగా ఆలయాన్ని శుభ్రపరచడంలో ఆలయ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఉత్సవాలకు భారీగా పర్యాటకులు తరలివస్తుండడంతో అందుకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ముందస్తు జాగ్రత్త తీసుకుంటున్నట్లు చైర్మన్ రమానందన్ తెలిపారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సహాయ, సహకారాలతో లేపాక్షి ఉత్సవాలను ఈనెల 25 నుండి మార్చి 1వ తేదీ వరకు మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చౌక ధరల దుకాణాల డీలర్లతో ఎండియు ఆపరేటర్లు సహకరించాలి.



ప్రజా భూమి ,లేపాక్షి మండల పరిధిలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్లతో ఎండియు ఆపరేటర్లు సఖ్యత కలిగి ఉండాలని తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, సి ఎస్ డి టి మోహన్ నాయక్ లు సూచించారు. డీలర్లు ఏ ప్రాంతానికి బియ్యాన్ని తీసుకు వెళ్లాలంటే ఆ ప్రాంతానికి ఎండియు ఆపరేటర్లు తీసుకు వెళ్లాల్సిందే అన్నారు. తూకాల్లో హెచ్చుతగ్గులు రాకుండా జాగ్రత్త వహించాలని ఇద్దరికీ సూచించారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. డీలర్లతో ఎండియు ఆపరేటర్లు సహకరించినప్పుడే ప్రభుత్వ బియ్యం సక్రమ పంపిణీకి అవకాశం ఉంటుందని వారు సూచించారు. డీలర్లు, ఎండి యు ఆపరేటర్లు పరస్పర అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఏపీఎంపీఏ జిల్లా వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయాలి

### -ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఆహ్వానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్ అనంతపురం నగరంలో ఈనెల 25వ తేదీన జరిగే ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రామీణ ప్రైవేట్ వైద్యుల వార్షికోత్సవన్ని విజయవంతం చేయాలని సంబంధిత యూనియన్ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. మేరకు శనివారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి ఆహ్వాన పత్రికను అందజేసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పిఏ రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్ ప్రసాద్, కార్యదర్శి సుధాకర్, సంయుక్త కార్యదర్శి వైడి వర్మ, హిందూపురం డివిజన్ అధ్యక్షులు గోవిందరాజులు, కోశాధికారిఆంజనేయులు, కన్వీనర్ షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అండ

**నడవలేని వృద్ధురాలు మహమ్మదాబి కి ఇంటికి స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లక్ష రూపాయల చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**

**శభాష్ సింధూరమ్మ గారు.. అంటూ ప్రశంసించిన పుట్టపర్తి ప్రజలు**



ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి: నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద దిక్కుగా ఉంటారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని జానకీ కళ్యాణ మండపం వెనుకవైపు ఉన్న ఉప్పు కాజా హుస్సేన్ సతీమణి మహమ్మదాబి అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలి ఇంటికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా వెళ్ళారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఇలా ఇంటికి వచ్చిన వృద్ధురాలికి ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని పుట్టపర్తి ప్రజలు శభాష్ ఎమ్మెల్యే మేడం అని ప్రశంసించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన నిరుపేదలకు ఆసుపత్రిలో అయినా ఖర్చులను ప్రభుత్వం కొంత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు అబ్దుల్ హుస్సేన్ పుట్టపర్తి టిడిపి నాయకులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే గ్రామాలకు రోడ్లు వస్తున్నాయి

**-సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**-అయ్యవారిపల్లిలో 40లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ**



ప్రజాభూమి, రాప్తాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నెలల లోపే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో 40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం ఆమె భూమి పూజ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు పంచాయతీ సర్పంచ్ శశికళ, నాయకులుఉప్పర శ్రీనివాసులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి.. జిల్లా పరిషత్ 15వ ఆర్థిక కమిషన్ ద్వారా నిధులు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో 40లక్షలు మంజూరు కాగా శనివారం రోజు రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాల్లో రోడ్లు లేక.. ఒకవేళ ఉన్నా అవి గుంతలమయం కావడంతో చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించిం దని.. ఇందులో మొదటి ప్రధాన్యత రోడ్ల నిర్మాణాలకే ఇచ్చిందన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గంలో చాలా గ్రామాలకు రోడ్లు వచ్చాయన్నారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు పెద్ద ఎత్తున వేస్తున్నట్టు చెప్పారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు వలనే సాధ్యమవుతోందన్నారు. రానున్న రోజుల్లో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి ,మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , ఎంపీడీవో విజయలక్ష్మి ,తాసిల్దార్ విజయ కుమారి ,నాయకులు శిక్షావలి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### -సిబ్బందికి సూచించిన మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని పట్టణ వ్యాప్తంగా ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని నీటి సరఫరా విభాగం ఇంజనీర్ జనార్ధన్, సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. శనివారం నీటి సరఫరా విభాగం హాజరును మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది వాటర్ మ్యాన్లు పనిచేస్తున్నారు, ఫిట్టర్లు ఇతర సిబ్బంది గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో చైర్మన్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గొల్లపల్లి నుంచి హిందూపురం కు ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పలు వార్డుల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. నీటి సరఫరా విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదే విధంగా సంబంధిత ఇంజనీర్ కు వేసవి దృష్ట్యా నీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. పైప్ లైన్ లేని ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



**వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

పురపాలక సంఘ వ్యాప్తంగా 38 వార్డుల్లోనూ పార్టీలకు అతీతంగా ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా శనివారం 9, 10 వార్డుల పరిధిలోని లక్ష్మీపురం, శ్రీకంఠపురం ప్రాంతాలలో చైర్మన్ రమేష్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడ ఉన్న ఉద్యానవనాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, పూర్తిస్థాయిలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు ఎన్జీవో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మంజుల, టిడిపి నాయకులు దుర్గా నవీన్, ఆదిల్, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాదప్ప, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గర్భాలయ సంప్రోక్షణ, హెూమాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని సి.చెర్లోపల్లిలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో గర్భాలయ సంప్రోక్షణ, శిఖర కలశ ప్రతిష్ట, హెూమాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే దేవాలయంలో సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభం కాగా వేద పండితుల మంత్రోచ్చారణ సంప్రోక్షణ, హెూమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమెను ఆలయ మర్యాదలతో అర్చకులు సన్మానించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి, నాయకులు అశ్వర్థనారాయణ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, బసవనపల్లి ధనుంజయ రెడ్డి, జిల్లా కార్యదర్శి మణేసముద్రం గిరి, రాచపల్లి మహేంద్ర రెడ్డి, గుడ్డంపల్లి వేణుగోపాల్ యాదవ్, రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శబరీష్ రెడ్డి, కవిత రెడ్డి, సిద్ధ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిణిగా పద్మప్రియ!

### అంకితభావంకు పదోన్నతి

ప్రజాభూమి, హిందూపురం

చిలమత్తూరు మండల మండల విద్యాశాఖ అధికారిణి పద్మప్రియ కు పదోన్నతి లభించింది. పెనుగొండ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిణిగా ఆమెను నియమిస్తూ శనివారం విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలిగా.... ప్రధానో పాధ్యాయురాలిగా అంకితభావంతో పనిచేసి ఈ స్థాయికి అంచలంచెలుగా ఎదిగిందని ఉపాధ్యాయ వర్గాలు పేర్కొంటున్నాయి. చిలమత్తూరు మండల విద్యాశాఖాధికారిణిగా బాధ్యతలు చేపట్టి నిత్యం విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించింది. రెండేళ్ల క్రితం ఎంఈఓ -1 గా బాధ్యతలు చేపట్టి మండలంలోని ప్రతి పాఠశాలకు వెళ్లి అటు విద్యార్థులు... ఇటు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతోనూ మమేకమై విద్యాభివృద్ధి కోసం స్ఫూర్తిదాయకంగా పద్మ ప్రియ నిలిచారని వివిధ సంఘాల ప్రతినిధులు కూడా ప్రశంసిస్తున్నారు. పద్మప్రియ విధి నిర్వహణలో అంకిత భావం తో పనిచేసినందునే పదోన్నతులు లభిస్తున్నాయని పేర్కొంటున్నారు. పెనుకొండ డివిజన్ విద్యాశాఖ అధికారిణి గా ఆమెకు పదోన్నతి లభించడం పట్ల చిలమత్తూరు మండలం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.



## చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

### -జిల్లా పంచాయితీ అధికారిణి సమత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సచివాలయ, పంచాయితీ సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించి, ఇంటి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పారిశుధ్య సిబ్బందికి ఇచ్చే విధంగా చైతన్యం తీసుకు రావాలని జిల్లా పంచాయితీ అధికారిణి సమత సిబ్బందికి సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం హిందూపురం రూరల్ మండలం తూమకుంట, కిరికెర, సంతేబిదనూరు గ్రామాలలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ ను జిల్లా పంచాయితీ అధికారిణి సమత పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆ రోగ్యమని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వల్ల చెత్తపై క్రిమి కీటకాలు చేరి తినే ఆహారం, నీటిలో కలుషితమై ప్రమాదకరమైనటువంటి మెదడు వాపు, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఇంటిలో ఉండే చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా తడి చెత్తను ఒక బుట్టలో, పొడి చెత్తను ఒక బుట్టలో, ప్రమాదకరమైన చెత్తను ఒక బుట్ట లో వేసి తమ ఇంటి వద్దకు వచ్చే పంచాయతీ వాహనంలో వేయాలన్నారు. పంచాయితీ సిబ్బంది గ్రామాలలో ఉన్న అన్ని చెత్త కుప్పలతో పాటు రోడ్డుకు ఇరు వైపులా పడి ఉన్న చెత్తతో పాటు పశువుల పేడ దిబ్బలు తొలగించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు. సేకరించిన చెత్త సేకరణ వివరాలను పిఆర్ వన్ అప్లికేషన్ లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. చెత్త నుండి సంపద తయారు చేయవచ్చన్న విషయం గ్రామాల్లో ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. అన్ని కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేయడంతో పాటు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని వందశాతం గ్రామాల్లో అమలు చేయాలన్నారు. ఈ కార క్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఓ శివ కుమార్, గ్రామ సర్పంచులు రత్నమ్మ, చిన్న వీరప్ప, లలిత, మాజీ సర్పంచ్ రాము, పంచాయితీ కార్యదర్శులు కెంచరాయప్ప, ఇబ్రహీంతో పాటు పంచాయితి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాభూమి



## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యా లయ సమీపంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి వేడుకలను రాష్ట్ర రెడ్డి సంఘ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నారెడ్డి లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామానికి 15 ముందే బ్రిటిష్ వారిని దుష్ట పాలన పై తిరుగు బాటు చేసి జెండా రెపరెపలాడించిన స్వతంత్ర వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. 1847 ఫిబ్రవరి 22వ తేదీన నరసింహారెడ్డికి ఉరిశిక్ష విధించారు అన్నారు. మాతృదేశ దాశ విముక్తికై పోరాడిన నరసింహారెడ్డి వీర గాథ జానపద గేయాలలో ఇప్పటికీ వినపడుతూనే ఉన్నాయన్నా రు. ఈ కార్యక్రమంలో బాల అశ్వర్థ రెడ్డి ,శివారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందజేత

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక టిబి రోడ్డు లోని వైవిఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు గౌతమ్ హైస్కూల్ వ్యవస్థాపకులు తిప్పలు నారాయణ స్వామి జ్ఞాపకార్థం గౌతమ్ హైస్కూల్ కరస్పాండెంట్ సుధీర్ నాయుడు సహకారంతో ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుచున్న దాదాపు 220 మంది విద్యార్థినులకు శనివారం స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా త్రీ టౌన్ సిఐ గోవింద రెడ్డి పాల్గొని విద్యార్థినులకు స్టేషనరీ అందజేసి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు. క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుశీల మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినులకు స్టేషనరీ అందించడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమానికి తమ పాఠశాలను వేదిక చేసుకున్నందుకు ప్రాణదాత సేవా సమితి వారికి, గౌతమ్ హైస్కూల్ కరస్పాండెంట్ సుధీర్ నాయుడుకు స్కూల్ తరపున ధన్యవాదాలు తెలిపారు. తమ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం 95 శాతం వుంటుందని, ఈ సంవత్సరం దాన్ని క్రాస్ చేయాలని కోరుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాణదాత సేవా సమితి అధ్యక్షులు సునీల్ కుమార్, కార్యదర్శి దివిజేంద్ర రాజు, సభ్యులు ఈశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కడప జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రజ్ఞా వికాస్ పరీక్షలను జయప్రదం చేయండి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలోని ప్రభుత్వ ప్రవేట్ స్కూళ్లలో జరగబోయే ప్రజ్ఞా వికాస్ పరీక్షను విజయవంతం చేయాలని ఎంఈఓ సావిత్రమ్మ తెలిపారు. శనివారం ఆమె చేతుల మీదుగా ఎస్ఎఫ్ఐ ప్రజ్ఞ వికాస్ కరపత్రం ఆవిష్కరించారు. ప్రస్తుత ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ ప్రజ్ఞా వికాస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ లు తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టడం కోసం పదవ తరగతి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ప్రజ్ఞా వికాస్ మోడల్ పరీక్షలలో ప్రతి పాఠశాల 10వ తరగతి విద్యార్థి పాల్గొనాలని సూచించారు. పాల్గొనేవారు యొక్క స్కూల్, విద్యార్థి వివరాలు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ :- 8297762173 డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు కార్యదర్శి విశ్వనాథ్ :- 80080 87023 నెంబర్ల ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయంత్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మేరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డును కర్నూల్ లో ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డును కర్నూల్ లో ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయ కులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఈ విషయమై నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో రాయలసీమలోని అన్ని రంగాలను విడివిడిగా 42% నిధులు కేటాయించాలని, విభజన హామీలు అమలు చేయాలని, కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డును కర్నూల్ లో ఏర్పాటు చేయాలని, పెండింగ్ ప్రాజెక్టను తక్షణ పూర్తి చేసి, రాయలసీమలోని సంస్థలను అమరావతికి తరలించకుండా ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తవ్వా సురేష్, వరలక్ష్మి, సృజన శ్రీను, హరిత, పద్మ, వెంకటన్న, కొత్తపల్లి ఎల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత

ప్రజాభూమి, పులివెందుల

పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విష్ణువర్ధన్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్,స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జేఎన్టీయూ పులివెందుల విద్యార్థులు తుమ్మలపల్లె సమీపంలోని గంగమ్మ చింతల దగ్గర రాబోవు గంగమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని గుడి ఆవ రణను మొత్తం శుభ్రపరచి,ఉన్న మొక్కలకు పాదులు తీసి, కొన్ని కొత్త మొక్కలను నాటి పాదు లు తీసి నీళ్లు పోశారు. పర్యావరణ స్వచ్ఛత మొక్కల సంరక్షణ భావి మానవజాతి మనుగడకు ప్రముఖ పాత్ర వహిస్తాయని ప్రిన్సిపల్ ఆచార్య డి.విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ప్రకృతి సంరక్షణ జీవజాతుల మనుగడ ప్లాస్టిక్ రహిత స్వచ్ఛతతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను పుడమితల్లి స్వచ్ఛత కోసం నిర్వర్తిం చాలని వైస్ ప్రిన్సిపాల్,ఎన్.ఎస్.ఎస్.కార్యక్రమ అధికారిని ఆచార్య శేష మహేశ్వరమ్మ వివరించా రు.ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా విద్యార్థు లు, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్ హుస్సేన్ భాష , శివకుమార్, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కిషోర్, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



## మండలం లో త్రాగునీటి సమస్య లేకుండా చూడండి: ఎంపీపీ,జడ్పీటీసీ -అధికారులు సమయ పాలన పాటించాలి

ప్రజాభూమి,వేముల




రాబోయే వేసవి కాలంలో మండలంలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి అని అధికారులను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి , జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి ఆదేశించారు.శనివారం ఉదయం మండలం లోని ఉన్నటువంటి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ను ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి నిర్వహించారు.ఈ సమావేశం కి , జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్ని శాఖల పై సమీక్ష నిర్వహించారు.ముందుగా వైద్య ఆరోగ్యం పై వైద్యురాలు అఫ్రిన్ వివరించారు.అనంతరం వ్యవసాయం,ఉద్యాన శాఖ లపై మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ మండలం వ్యాప్తం గా రైతులు తమ విశిష్ట సంఖ్యను స్థానిక ఆర్ ఎస్ కే అసిస్టెంట్లు వద్ద నమోదు చేసుకోవాలి అని అందుకు ఈ నెల 27 వ తేది చివర తేది అని అన్నారు,అంతే కాకుండా ఆయా ఆర్ ఎస్ కె కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయి అని కావాల్సిన వారు ఉపయోగించుకోవాలి అని అన్నారు.పలువురు సభ్యులు గతం లో పాడ నిధులతో రైతులకు వాటర్ క్యారింగ్ పైపుల కోసం డీడీలు అందజేశామని ఇంతవరకు పైపులు ఇవ్వలేదని ఈ విషయాన్ని పలుసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికి స్పందనలేదని పేర్కొన్నారు, సకాలంలో రైతులకు వాటర్ క్యారీయింగ్ పైపులు ఇవ్వక పోతే ధర్నా చేస్తామని తెలిపారు, స్పందించిన ఏవో ఈ విషయాన్ని పై అధికారులతో మరోసారి చర్చిస్తామన్నారు,అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ హసీనా శ్రీ సంక్షేమ శాఖ,అంగన్వాడి పై వివరించారు. అలాగే మండల పంచాయతీరాజ్ ఏ ఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, అలాగే జడ్పిటిసి నిధులతో దాదాపు 20 లక్షల నిధులతో వేముల, దుర్గన్న గారి పల్లి, పలు గ్రామాల్లో ప్రహరీ గోడలు త్రాగునీటి సమస్యలు పనులు చేపట్టమన్నారు.అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ అయిన త్రాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిష్కరిస్తం అని తెలిపారు.అలాగే ఇన్చార్జి ఏపీఓ మధు మాట్లాడుతూ ఉపాధి నిధుల ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తున్నామని, మండల వ్యాప్తంగా మూగజీవాలకు షెడ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ వేముల మండలం వ్యాప్తం గా మహిళలకు పుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లపై రాయితీలు అందిస్తున్నాం అని,అలాగే మండల వ్యాప్తం గా ప్రతి ఒక్క గ్రూప్ కి విరివిగా రుణాలు అందిస్తున్నాం అని అన్నారు.ఎవరైనా తమ సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని అలాంటి వారిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం,విద్య శాఖ, హౌసింగ్, పీబీసీ కాలువ,వెటర్నరీ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై సమీక్షించారు.అనంతరం ఎంపీపీ చల్లా గంగాదేవి , జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి సమయ పాలన పాటించాలి అని అన్నారు,అలాగే మండల వ్యాప్తంగా అన్ని శాఖలలో ఇన్చార్జులు సంవత్సరాలుగా తిష్ట వేశారని పూర్తి స్థాయి అధికారులను నియమించాలని తెలిపారు.రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగుల కు,డ్వాక్రా మహిళలకి ప్రత్యేక ఆటల పోటీలను ఏర్పాటు చేయాలని వారికి బహుమతులను ఎంపీపీ,జడ్పీటీసీ సొంత నిధులతో ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు.అలాగే వేముల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లోని విద్యార్థులకు వేసవి కాలం దృష్ట్యా వారికి కావాల్సిన పురిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ను తన సొంత నిధులతో అందిస్తాను అని , జడ్పీటీసీ పేర్కొన్నారు.అలాగే జూనియర్ కళాశాల మరమ్మతులకు సంబంధించి పలు తీర్మానాలను కలెక్టర్ కి పంపిస్తాం అని పేర్కొన్నారు.అలాగే గ్రామాలలో రైతులకు ఉదయం పూట వ్యవసాయ కరెంట్ అందజేయాలని అలాగే గ్రామాలలో కోత లేని విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం అధికారులకు ప్రజా ప్రతినిధులు కు ప్రజలకు పత్రిక విలేఖర్లకు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇందిరా రాణి ,మండల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## రేనాటి సూర్యుడికి ఘన నివాళులు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహానికి రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవి స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దుర్మార్గపు పాలనను వ్యతిరేకించి సిపాయిల తిరుగుబాటుకు పది సంవత్సరాలు ముందే 1847 వ సంవత్సరంలో ఆంగ్లేయులను ఎదిరించి పోరాడిన ప్రథమ స్వాతంత్ర సంగ్రామ యోధుడు రేనాటి సూర్యుడు భరతమాత ముద్దుబిడ్డ తిరుమలేశు తొలి గడప కడప గడపలో జన్మించిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం భావితరాలకు ఆదర్శనీయం ఆచరణీయం మార్గదర్శనీయమని పేర్కొంటూ ప్రతి ఏటా రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి మరియు వర్ధంతి లను ఘనంగా నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు ఆ మహనీయుని దేశభక్తి త్యాగనిరతి సేవా తత్పరత అకుంఠిత దీక్ష దక్షతలను అందించడమే మా లక్ష్యం అని ప్రతి భారతీయుడు ఇటువంటి మహనీయుల చరిత్రను తెలుసుకొని ముందు తరాలకు అందించే దిశగా ప్రయత్నం చేయాలని ఈ మహా యజ్ఞంలో భాగస్వాములమైన రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం కార్యవర్గం అందరము అదృష్టవంతులమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టిటిడి బోర్డు మాజీ సభ్యులు టంగుటూరు మారుతీ ప్రసాద్ కోశాధికారి కోట ఓబుల్ రెడ్డి రామచంద్రారెడ్డి కార్యవర్గ సభ్యులు పద్మ వీరన్న ఎదవల్లి రమణయ్య రామాంజనేయ రెడ్డి గగుటూరి దస్తగిరి డాక్టర్ పగిడేల నరసింహారెడ్డి రెడ్డి సంఘం నాయకులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి ఏ రమణారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయండి: సీపీఐ

### దేశానికి వెన్నుముక రైతన్న కోసం కడపలో ప్రాజెక్ట్ మహాసభ సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రాష్ట్ర రైతుల ముఖంలో చిరునవ్వు చూడాలని సిపిఐ సంకల్పమని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, వారి బృందంతో కడపలో జరిగే మహాసభ విజయవంతం చేయాలని బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని. సీపీఐ , బికెఎంయు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22,, 23 ,24 ,తేదీలలో కడప నగరంలో జరుగు ప్రాజెక్టుల రాయలసీమ, పశ్చిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల ప్రాంతీయ మహాసభకు రైతులు హాజరైనారు ఈ మహాసభలో కరువు పీడిత రాయలసీమ, పక్షిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల సాగు, త్రాగునీటి అవసరాలు, ప్రాజెక్టుల పూర్తికి నిధులు, ప్రాజెక్టులకు నికర జలాల ఆవశ్యకత, అంతః రాష్ట్ర నీటి వివాదాలు, పాలక ప్రభుత్వాల వైఖరి, పరిష్కార మార్గాలు తదితర ముఖ్య అంశాలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణ చేసుకొని ముందుకెళ్లాలని అన్నారు .ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరం నందుగల హరిత ఫంక్షన్ హాల్ లో ప్రాంతీయ ప్రాజెక్టుల [illegible] ప్రారంభమవుతుందని అధిక సంఖ్యలో రైతులు పాల్గొని బ్రహ్మ సాగర్ పిల్ల కాలువలు పూర్తిచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారుఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, , జాకోబ్ చెన్నయ్య , ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా పిరయ్య, ఓబులేసు, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు , రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, షాహిద, విశ్వాసమ్మ, బాలమ్మ, చాంద్, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబడి-అగ్రి షో కార్యక్రమం పై అవగాహన రైతులకు ఎంతో మేలు

### మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




అనంతపురం జిల్లాలో రాప్తాడు లో అత్యాధునిక వ్యవసాయ సమాచారంతో రైతుబడి ఆధ్వర్యంలో అతి పెద్ద వ్యవసాయ ప్రదర్శన రైతుబడి అగ్రి షో ఏర్పాటు చేశారు. సుమారు 300 కంపెనీలు, 1000కి పైగా నూతన వ్యవసాయ అంశాలు వివరించేందుకు ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో రైతులు హాజరయ్యా రు. ఈ రైతుబడి కార్యక్రమానికి పులివెందుల మాజీ పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి, సమరసింహ ఫర్టిలైజర్స్ సారెడ్డి గంగాధర్ రెడ్డి లు శనివారం హాజరయ్యారు. ఆయనకు కంపెనీ ప్రతినిధులు డీజీఎం ఏ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ ఎం దాసరి కేశవ, ఎస్పి జి హరికృష్ణ లు శాల్వాతో సత్కరించి పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అత్య ధిక వ్యవసాయ పరికరాలు, డ్రోన్ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, మెక్కలు, నానో టెక్నాలజీ, శాటిలైట్ సాయిల్ టె స్టింగ్, ఆటో స్టార్టర్, ఫెన్సింగ్, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలు చాలా పాల్గొన్నారు. వ్యవసాయ అను బంధ రంగాలైన డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, పట్టు పురుగుల, మేకలు-గొర్రల పెంపకం వంటి ఇతర అంశాల గురించి కూడా సమాచారం తెలుసుకునే అవకాశం కంపెనీ వారు కల్పించారన్నారు. రైతు లందరూ దీనిని సద్వినియోగం చేసుకొని వ్యవసా యాన్ని మరింత విస్తృతం చేసుకోవడంతో పాటు కష్టాన్ని తగ్గించుకొని, లాభాన్ని పెంచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయో గపడతాయన్నారు.

## అవినీతికి పాలు పడితే సహించే ప్రసక్తే లేదు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



మండల అభివృద్ధి కార్యాలయంలో ఇటీవల జరిగిన అవినీతికి పాల్పడిన అధికారులపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారని గత వైసిపి ప్రభుత్వం లో ప్రారంభమైన అవినీతిని చాప కింద నీరులా వ్యాపించి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అభివృద్ధి కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారని ఒంటిమిట్ట,సిద్ధవటం మండలంలో అధికారులు అవినీతికి పాల్పడితే సహించే ప్రసక్తే లేదని రాజంపేట నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి అన్నారు శనివారం నాడు స్థానిక హరిత హెూటల్ లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంపీటీసీలు ఎంపీపీ సర్పంచులు పనులు చేయకుండా అధికారులను ప్రలోభ పెట్టి బిల్లులు చేసుకొని లక్షల రూపాయలు దోచుకున్నారని ఈ దోపిడిని సహకరించిన అధికారులను ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్ లను విధుల నుండి పూర్తిగా తొలగించాలని ఆయన అన్నారు అంతేకాకుండా భూకబ్జాలకు పాల్పడుతున్న నాయకులను అధికారులు వత్తాసు పలుకుతున్నారని అలాంటి అధికారులపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆటలు సాగవని ఆక్రమణదారులకు సహకరించే రెవెన్యూ అధికారులను వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరి గంగిరెడ్డి, టిడిపి నాయకులు,దున్నుతల రఘురాం రెడ్డి, తులసి దిలీప్ కుమార్, పలు పూరి దత్తాత్రేయ, సుంకేసుల చౌడయ్య, రోశయ్య, రమణ, బాబు, వెంకటేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా.ఉయ్యాలవాడ.నరసింహారెడ్డి వర్ధంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల లో హెడ్మాస్టర్ షేక్ మౌలాలి ఆధ్వర్యంలో మొదటి స్వాతంత్ర పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగివుండాలని, మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు హెడ్మాస్టర్ షేక్ మౌలాలి తెలిపారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి,చిత్రపటాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సహా ఉపాధ్యాయులు షేక్ షేక్షావలి పాల్గొన్నారు.

## వాసని విద్యానికేతన్ నందు కన్నులపండుగగా సైన్స్ ఎక్సిబిషన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విద్యానికేతన్ నందు డైరెక్టర్ ప్రిన్సిపల్ కె రంగయ్య, ఏవో కె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సర్ సివి. రామన్ సైన్సీ ఎక్స పో అంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 400 విద్యార్థులు 200 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ అభ్భుతమైన కార్యక్రమానికి డి.ఎస్.పి నాగరాజు గ ఈవో సామ్యుత్ ఎం ఈ ఓ రాందాస్ నాయక్ , శార్వాణి బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ మనగాల చంద్రశేఖర్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లీడర్ గోళ్ళ వరలక్ష్మి అపుస్మా అధ్యక్షులు మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇటువంటి కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు ఇటువంటి సామర్థ్యాలను వెలికి తీసేటువంటి సైన్స్ ఫేర్ ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందని కొనియాడారు.. విద్యార్థులు 25000 చక్కగా వైజ్ఞానిక ఆవిష్కరణల దృష్ట్యా. ముందుకు తీసుకెల్తున్నందుకు ప్రిన్సిపల్ రంగయ్య ని విచ్చేసిన 1000 మంది తల్లిదండ్రులు పలు స్కూల్యాజమాన్యాలు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం కు స్పెషల్ బస్సులు

### మార్కాపురం ఆర్టీసీ డిఎం నరసింహులు వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వెళ్లే భక్తులకు మార్కాపురం డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వెళ్లేభక్తులరద్దీకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామన్నారు. శివరాత్రి ఉత్సవాలు ముగింపు వరకుమార్కాపురం,ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం తర్లపాడు నుంచి మూడు రోజులపాటు శ్రీశైలంకు 80 బస్సులు సర్వీసులను నడుపుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక బృందంగా ఏర్పడి వచ్చినవారికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తామన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య పాఠశాలలో పాద పూజోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం చైతన్య పాఠశాలలో సార్టింగ్ ఫ్యామిలి బ్లూమ్ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థుల చేత తను తల్లిదండ్రులకు పాద పూజోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. నేటి విద్యార్థులకు కుటుంబ విలువల గురించి, తల్లిదండ్రుల యొక్క గొప్పదనాన్ని గురించి ప్రిన్సిపాల్ ఆది నారాయణ మాట్లాడుతూ:-'భూదేవి అంత ఓర్పు, సహనం అమఅది అయితే, ఆకాశం అంత ఔన్నత్యం నాన్నది" అని, మనం గెలిచినపుడు పది-మందికి చెప్పుకుని, ఓడినపుడు మన భుజం తట్టి ధైర్యా వచ్చె వ్యక్తులు తల్లి దండ్రులు మాత్రమే అని విద్యార్థులకు తెలియజేస్తూ, అన్ని రకాల పుణ్యనదుల జలము కంటే, తల్లిదం-డ్రుల పాదాలు కడిగిన జలము వాటి అన్నింటి కంటే భారా గొప్పదని విద్యార్థులకు పాదపూలు గొప్పదనాన్ని తెలియజేసారు. తల్లిదండ్రులు మరియు విద్యార్థులు వాళ్ళ అమబంధాలను పాటల రూపంలో, మాటల రూపంలో వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఏజియమ్ అంజయ్య, ఆర్.ఐ సురేంద్రగారు, ప్రిన్సిపాల్ ఎ. ఆదినారాయణ , కీ. వీరాంజనేయులు గ, డిన్ శ్రీనివాసులు . ఏ ం. కృష్ణారెడ్డి , ప్రైమరీ ఇన్చార్జి ప్రేమీల , తదితర ఉపాధ్యాయులందరు పాల్గొని కార్య క్రమాన్ని విజయవండం చేశారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం సందర్భంగా బిజెపి సంబరాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో, భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించి, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, శ్రీమతి రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా, పోరుమామిళ్లలో శనివారం బిజెపి నాయకులు, ఆర్యవైశ్యులతో కలిసి, విజయోత్సవ వేడుకలు జరిపి, తదుపరి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నారోజు రమణాచారి మాట్లాడుతూ ఢిల్లీ తరహాలోనే, తెలుగు రాష్ట్రాల్లో కూడా కాషాయ జెండా ఎగురవేస్తామని తెలియజేశారు,మండల అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ, ఆర్యవైశ్య సోదరులు, భారతీయ జనతా పార్టీకివెన్నుదన్నుగా నిలవాలని పార్టీ మీకు తగిన గుర్తింపు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, అసెంబ్లీ కో కన్వీనర్ పళ్ళెం సెట్టి పందరి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు, డి. శ్రీనివాసులరెడ్డి, పి బ్రహ్మయ్య, కందుకూరు చెన్నయ్య, వంకదారి జయరాం, డి. మోహన్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు, మల్లెముల సత్యనారాయణ, తులసి రవికుమార్, శ్రీరామ్ బ్రహ్మయ్య, ముచ్చర్ల కేశవయ్య, పువ్వాడి కృష్ణ, అయ్యపు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రెడ్డి సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్లో ప్రథమ స్వతంత్రసమరయోధులు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఉయ్యాల వాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహానికి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి అల్పాహారము పూలదాతఅ జవ్వాజి రామానుజుల రెడ్డి జార్జి కాలేజీ ఏ.వో దరిమడుగు సహకరించడం జరిగినది ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి మార్కాపూర్ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ మెంబర్ పెద్దలు కందుల రామిరెడ్డి మరియు మాలపాటి వెంకట్ రెడ్డి (మొద్దు) కౌన్సిలర్ మారం రెడ్డి కృష్ణారెడ్డి, దరిమడుగు సర్పంచి బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి, మార్కాపురం రెడ్డిసంఘం రూరల్అధ్యక్షులు కుందూరు రమ ణారెడ్డి,టౌన్ అధ్యక్షులుతిరుమలరెడ్డిరామిరెడ్డి మార్కాపురం నియోజకవర్గ కో కన్వీనర్ కర్ణ వెంకట నరసింహారెడ్డి , వెన్న వెంకట్ రెడ్డి ,రెడ్డి మహిళా సంఘం సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి తాడిపత్రి చెన్నారెడ్డి టీవీ సి ఆర్ గోగిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి బత్తుల వెంకట్ రెడ్డి చదలవాడ రామిరెడ్డి ,కందుల బలరాం రెడ్డి , ఆర్ వి సుబ్బారెడ్డి గుంటక భాస్కర్ రెడ్డి,కందుల లక్ష్మీ రెడ్డి గోరంట్ల వెంకటరెడ్డి, కుందూరు మల్లారెడ్డి, రావి చెంచి రెడ్డి అంజి రెడ్డి జయరాం రెడ్డి, వెంగల్ రెడ్డి, హనుమారెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్ .నాగేందర్. రెడ్డిరామకృష్ణారెడ్డి,బాలకృష్ణారెడ్డి, యోగి రెడ్డి, జె రంగారెడ్డి,



బి చెన్నారెడ్డి సిహెచ్ సత్యం, బి రంగారెడ్డి బి .కృష్ణారెడ్డి ,టీ వెంకటేశ్వర్ రెడ్డి బి శంకర్ రెడ్డి, రెడ్డిసంఘ పెద్దలు మిత్రులు బంధువులు అందరూ పాల్గొని ఆయనకు నివాళులు అర్పించడం జరిగినది

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి- ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య

### - విధ్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య తెలిపారు. శనివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలోని క్యాంపస్ లో విద్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సిఐ ఉలసయ్య, కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్సై లక్ష్మీ లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని, వీటిక అలవాటుపడి తమ భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే దీని వల్ల శరీరంలో కలిగే దుష్ప్రభావం, మానసిక రుగ్మతలు, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. పోలీసు కళా జాగృతి బృందం హెడ్ కానిస్టేబుల్ నరసరావు ఆధ్వర్యంలో దీని వల్ల కలిగే దుష్ప్రభావాలను నృత్య,



నాటక, పాటల రూపంలో ప్రదర్శనలు చేశారు. ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతి వేడుకలు

### ఆంగ్లేయులకు సింహం స్వప్నం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి, పులివెందుల

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతి వేడుకలను పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాస ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి చిత్రపటానికి భూమి రెడ్డి ఉమాదేవి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం లోనే తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి అన్నారు. ఆంగ్లేయుల దుష్ట పాలన పై



తిరుగుబాటు చేసి వీర మరణం పొందాడన్నారు.ఆంగ్లేయుల కు సింహ స్వప్నంగా వుండేవాడని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, శివారెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పటాల బాబు పాల్గొన్నారు.

## వైకాపా కార్మిక అధ్యక్షునిగా నియామకం

### - చల్లా బాలాజీకీ పలువురు అభినందనలు

ప్రజాభూమి, వేంపల్లె

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడిగా వేంపల్లెకీ చెందిన చల్లా బాలాజీ నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ అధిష్టానం సంబంధిత వివిధ అనుబంధ విభాగాలు నియోజకవర్గ అధ్యక్షులను ప్రకటించింది. చల్లా బాలాజీని ఆ పార్టీ నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షుడిగా వైకాపా అధిష్టానం నియమించింది. దీంతో



పలువురు పార్టీ నేతలు, ఆయా విభాగాల అధ్యక్షులు, వివిధ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందని, అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వేంపల్లె మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతంగా పార్టీ విభాగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం)

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో మాఘమాసం శనివారం విశేష పూజలు ప్రత్యేక అలంకారాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృ త అభిషేకం ఆంజనేయ స్వామి సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ట గాంచిన పురాతనమై న



ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఎంతో నమ్మకముతో భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని అంతే కాకుండా మాఘమాసంలో మహిళలు ఉదయాన్నే మాఘ స్నానం ఆచరించి విశేష పూజలు ప్రత్యేక నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని తెలియజేశారు .అనంతరం ఆల య నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షునిగా అగ్రహారం రవి

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగ న్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా అగ్రహారం రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన వైఎస్



జగన్మోహన్ రెడ్డికి, వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైఎస్ మదన్మోహన్ రెడ్డి, రెడ్డి శివశంకర్ రెడ్డి, కోళ్ల భాస్కర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తా అన్నారు. నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా అన్నారు.

## పోరుమామిళ్ల మండల రైతుల ఆన్లైన్ సమస్యను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ అంబేద్కర్ సేన రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలం రైతులు ఆన్లైన్ కొరకు దరఖాస్తు చేసుకొని కొన్ని రోజులు గడిచిన ఇంతవరకు ఆన్లైన్ కావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ముఖ్యంగా పుల్లివీడు.యర సాల. టి. చల్లగిరిగెల. టేకూర్ పేట. సంచర్ల. గానుగపెంట. సిద్దవరం. గ్రామ పంచాయ తీలలో దరఖాస్తులు చేసుకొని చాలా కాలం నుండి రైతులు ఆన్లైన్ కొరకు తిరుగుతున్న ఆన్లైన్ జరగడంలేదని గ్రామపంచాయతీ వీఆర్వోలు వేల రూపాయలు డబ్బులు



డిమాండ్ చేస్తున్నారని రైతులు వారి బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగినది . మండలంలో దాదాపు 1200 రైతులు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని ప్రతిరోజు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పనులు జరగడం లేదని కొంతమంది వీఆర్వోలు లక్షలు రూపాయలు ఆన్లైన్ కొరకు డిమాండ్ చేస్తు న్నారని వారి బాధను తెలియజేయడం జరిగినది. ఈ విషయాల పైన సోమవారం నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి దరఖాస్తు రూపంలో తీసుకుపోయి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిత్యాన్నదానానికి దాత విరాళం

### - గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట

ప్రముఖ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిత్యాన్నదానానికి దాత విరాళం అందజేసినట్లు ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ తెలిపారు. శనివారం ప్రొద్దుటూరుకు చెందిన దాత మలిశెట్టి కొండన్న, వీరి భార్య రామసుబ్బమ్మ జ్ఞాపకార్థం రూ.50116 లు నగదును విరాళం అందజేశారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక దర్శనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లోనే గండి దేవస్థానం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని, భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్యాన్నదానానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి, స్వామి వారి భక్తీకి ప్రీతి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో దేవస్థానం ఈఓ వెంకట సుబ్బయ్య, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, పేర్ల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677